UNIVERSAL
LIBRARY
OU_204867
UNIVERSAL
LIBRARY

శ్రీరస్తు.

# సావిత్రీ చరిత్రము

(హరికథ)

బ్రహ్మశ్రీ మదజ్జాడాదిభట్ట

నారాయణదాస

విరచితము.

ఐదవ కూర్పు.

ప్రకాశకులు:

కంచుల గోవిందంగారు,

పీసుగుడ్సు మార్చంటు, బెజవాడ.

బెజవాడ వాణీ ముద్రాక్షరశాలయందు

ముద్రింపబడినది.

1929.

[కాపీరైటు రిజిస్టర్డు.] [వెల రు. 0-12-0]

# ప్రకటన.

1923 సంllరం అక్టోబరు 22 వ తేదీన బ్రహ్మశ్రీ మదజ్జాడాదిభట్ల నారాయణదాసుగారిచే రచియింపబడిన యీ సావిత్రీచరిత్రము ను గ్రంథకర్తగారివలన యావత్తు కాపీరైటుహక్కులతో మేము క్రయమునుపొంది యున్నాము. ఈ పుస్తకము యిండియా కాపీరైటుచేతను, పరకీయమైన కాపీరైటు చేతను సురక్షితమైనది. ఉత్తరువులేనిదే యెవరైనను యిందొక భాగమునుగాని, సంపూర్ణముగాని, యిందులోని భావములుగాని, కీర్తనలుగాని, యీపుస్తకమును భాషాంతరీకరించి క్రయమునకు యిచ్చుటకుగాని యెవరికిని హక్కులేదు. ఈ పుస్తకమును యేమాత్రమైనను కాపీ చేసినయెడల కాపీరైటునుల్లంఘించినట్లగును. అట్టివారు మేము తేబోవు క్రిమినల్, సివిల్ చర్యలకు బాధ్యులగుదురు.

ఇట్లు,

బెజవాడ,
12—11—23.

కందుల గోవిందం,
పీసుగుడ్సు మర్చంటు,
బెజవాడ.

శ్రీరస్తు.

# సావిత్రీ చరిత్రము.

గీ. సర్వమంగళ మమ్మ ప్రసన్నదృష్టి
గాంచు మాతల్లి సంశ్రిత కల్పవల్లి
ర క్తియు విర క్తియుంభు క్తిము క్తినీవె
యవ్యయామృత మధురో క్తియాదిశ క్తి॥

భైరవి—చతురస్రగతి.

ప॥ నన్నుబ్రోవుమా యమ్మా శార్వాణి ॥ న॥
పన్నగేంద్రభూషు పట్టంపురాణి॥ న॥
అ॥ కన్నతల్లి నన్నుం గావరాదటే!
నిన్ను వేడుకొన్న నీవాడనన్న ।
చ॥ పన్నగనా దిక్కెవరే నిన్నువినా!
కలలో నినుగన్నది నాకన్నుదోయి నిన్నరేయి హా ॥ న॥
౧ ఇవుడీనాకృతికి నీవేనాయిక ।
కృపతో దీనిగైకొన వేవేయిక।
అపరిమితానందముతో లపనజితా।
బ్రాహిత యద్రిపుని సుతా ।
జపాసుమాభపాణి భైరవి॥న॥

హంసధ్వని—ఆది

ప॥ కనికరమున నను గనుగణపతి నా।
మనవివినుము నిను వేడెద బాడెద ॥గ॥
అ॥ వనజభవా ద్యమరవినుతచరితా ।
నిను నిత్యము గొనియాడెద నాడెద ॥ గ ॥

మి॥ ఘనదురితాటవీ దవానలవిఘ్ననీరదప్రచండానిల।
ప్రణుతభక్తపారిజాత గిరిజాతనయా గనరాదయా।
దయామయ ॥ క ॥

౧ ఇలలోజనముల తొలిమ్రొక్కునీదె।
జలజాసనాక్షి వతంసులకన్న।
కలనైనన్నినుమరచుదేవ కెక్కడిదినిజకార్యసిద్ధిదలంపగ ॥
భళిరాయుం ద్రాల్చెక్కుపడునుమత్పదపద్మామృతముద్గ్రోలకున్న॥
తెలగించుము నా కావ్యంబు త్వంసీకృతసకలపరమహంసధ్వని ॥ క॥

## కన్నడ—మిశ్రగతి.

ప॥ అంబజోహారే దేవిజోహారే।
మమ్మేలుమాశారదాంబజోహారే॥యం॥
అ॥ బింబఫలినోష్ఠనితంబజోహారే।
సమ్ముదితభక్తకదంబజోహారే।
మి॥ కంబులలితగ్రీవవీణా గానప్రదావితగ్రావ॥
సమ్మధితపావనికురంబప్రశస్తకుటిలాలకరోలంబ ॥యం॥
౧ నిన్నువినాదిక్కెవరేనాతల్లి సిఖిలాశ్రితకల్పవల్లి ।
పన్నగనా కావ్యమునీదయజల్లి ప్రచురించుము దేవతామతల్లి
ఉన్నతకవిస్తోత్రపాత్రభవోదధిసంతారణవహిత్ర ।
యెన్నగనీదురాయంచనడ నిందగుపర్బు మేలకన్నడ ॥యం॥

సీ. ముజ్జగంబులగలమూలరహస్యములెరిగించుసహజకవీంద్రులార
చాలరుగందలిర్పగమోళ్ళలోకమానందింపబాడుగాంధర్వులార
వాణిజ్యకృషిశిల్పబహువిధసంగర లౌకికోద్యోగకళాపులార
దయయుసత్యంబు నిత్యంబుమూర్తిభవించువిధినొప్పురుభాగవతులార

శ్రేష్ఠులారా యజనకర్మిష్ఠులార
మాయసంటెయు సంటని మహితులార

## సావిత్రీచరిత్రము.

అఖిలజనులార యమ్మలారయ్యలార
సత్కథామృతముంగ్రోలి జయముగొనుడు.

జెంఝోటి - త్రిస్ర.

ప॥ సుజనులార లెండు శౌరి - భజన జేసికొండు ॥సు॥

అ॥ నిజము తెలియరండు మీకు - శౌజయమగును జుండు ॥సు॥

చ॥ గజబిజిసంసారములో - రజస్తమోగుణములవల।
నజక్కవరవశతనిడుము - భజించుమనశబ్బము క్తి ॥సు॥

౧ ముల్లోకసంపదలకు - విర్రవీగనేల।
కర్రకందరానిపండ్లు - కర్రుసాచనేల।
వెర్రికి గారడీసుఖమ్ము । లిర్రికెండమావులవలె।
జర్రునగల్పించుగల్మి - బుర్రనూటి జెంఝోటి ॥సు॥

సీ. నిరుపేదలకుగుక్కమురికిసంతానమ్ము కోటీశునాలికిగొడ్డరికము
చేతనైనకురూపిజేరనీయదుచెల్వ యందకానికిలోనియంగుసున్న
మృష్టాన్న మారోగ్యహీనులకుండును దినగలవారికి దిండిలేదు
దాతనుముంగాళ్ళ దన్ని యేగెడుకల్మి కడులోభివానినిగాగిలించు
ఉన్నవారున్నదనియేడ్వ నుర్విలోన
లేదనుచుగుందెదరు సిరిలేనివారు
చూడనీలోకమంతేయు శోకహతము
సత్యముం దయగల్గిన జనముతప్ప.

ఉ. ఎన్నగగోరనప్డు లభియించును సంపద రాగిబొమ్మకున్
సన్నుతపూజమాసిక బెలుచం దనుగోరిన రాదు లచ్చి బల్
చన్నులుమాసకమ్మకటు చావకతీరని గూనివంపులా
గున్నది స్వేచ్ఛలేనిబ్రతుకో జనులార యికేటిసౌఖ్యముల్.

నాధనామక్రియ - త్రిపుటతాళము.

ప॥ భళిప్రధాయీవట్టియాశా - భంగమౌసంసారంబు ॥భ॥

అ॥ పలువిధంబులరక్షజేసిన - దెలియదాతనువులేమగునో ॥భ॥
మ॥ కలలోనిమాడ్కి మనబ్రతుకునగ - లుగునెల్లపనులవశములయి
యెలమిమూఢులహంకరించెద - రెట్టింతరాయబారమట్టుల॥
౧ బూరుగుపువ్వుచందాన - మోసబుచ్చుమనదు తెలివి।
చేరవచ్చుననిపించి - దూరమౌమనకుసంతుష్టి।
ఆరయజర్విత చర్వణమక - టకటయూకదంపుమనబ్రతుకు।
కోరదగినదిలేదిటమిగుల - ఘోరదుఃఖంబనాధనామక్రియ ॥భ॥

సీ॥ జ్ఞానసంగతియటుసంసారమిదిసౌఖ్యమూమీదబహుళదుఃఖాకరంబు।
పానకాలరాయనిబలుచప్పిపలెను భోగేచ్ఛ ఎన్నటికి శాంతించపోదు
ఆకాశమందునల్పటుతనస్సై బాంధవప్రీతిగల్గుటభ్రమకృతంబు
ఎనుముతోకంబట్టియీతకుదిగినట్లు క్షోణీపతులనమ్మిగొల్చుచుంట
అనుచురూఢిగదెలిసి సత్యంబుదయయు
గడిమిదప్పక ధర్మార్థకామములను
పరహితంబుగసల్పెడి భాగవతులు
సంతతానందపదవికి సాగుచుంద్రు.

చ. జగమిదియెల్ల కల్లనుచు సత్యదయల్ గ్రసించి జాతులం
దెగడి కులానుబంధనము దెగించి సదా వివిధాన్నపానముల్
దగిలి సమస్తభోగములదప్పరులై కడుదానధర్మముల్
పొగరునమాను నాస్తికులబోధలు భాగవతుల్గణింతురే॥

కాంభోజి - రూపకము.

ప॥ అద్వైతముకలదా నిద్రా - శననిధువనపరుల।
అ॥ అద్వితీయవస్తువునక - హంకృతికలదా।
మ॥ చిద్విలాసుడఖిలజగ - త్సృష్టిస్థితినాశహేతువని।
యద్వేషణుపాదిగురుం - డాదిశక్తికింగాక ॥య॥
౧ పరులకొరకునమ్మహా - వాక్యములనుబోధించు।
కరణిదాముచేయగా - గలరెమెట్టవేదాంతులు।

## సావిత్రీచరిత్రము.

ఎరుకఁగల్గువారమనుచు - నొరులఁదెగడితమతప్పుల।
నరయలేరు క్రిందినల్పు- లెరుఁగఁగలదె కాంభోజ ॥య॥

సీ. దుర్జనసహవాసదోషంబునం దొల్లి నఖిలదుర్వ్యసనంబులభ్యసించి
మానజాలఁ నభిమానంబునన్నిండఁదెపాలయ్యు మరిసిగ్గుపడఁ ముదిరి
పరవశులై యెల్లపాపంబుల నిరాశపడిసల్పివయస్సెల్లపాడుచేసి
తమవలెదుష్టవర్తన లేనివార లొకర్లు లేరంచునజ్ఞానులనుచు
మెట్టవేదాంతులై చెడుగొట్టులెల్ల
వర్ణధర్మములెల్లఁ వావివరుస
లనఁ విహరించి నాస్తికులగుచు నరఁ
మరుగుచుండురు చెనటుల గురువులగుచు.

క. సూనృతము పల్కవలె దయ
బూని సకలజంతువులను బోషించవలెఁ
శ్రీనారాయణ పాద
ధ్యానంబున జొక్కి భవము దరియించవలెఁ.

## ఖరహరప్రియ—రూపకము.

ప॥ భక్తజనులతో సఖ్యము- వసినిదు నిహపరసౌఖ్యము।
అ॥ ప్రాక్తనదుష్కర్మములెడ- బాపముఖ్యము ॥భ॥
మి॥ శక్తిఁగొలఁదినుపకారము- సల్పుచుదీనులఁబెంచుచు।
ముక్తిమార్గములఁగనుసత్య -ముంభూతదయయుఁగల్గిన ॥భ॥
౧ సలలితస్వీయవర్ణా చారంబులవదలబోఁ।
కలనైనంపరభామల- గలయఁగరాఁ।
ములుచలసహవాసము న- వ్వులకైనంజేసికొనఁ।
యిలలోసర్వసమతజరి- యించెడి ఖరహరప్రియ ॥భ॥

సీ. స్వర్గములోనరంభాభోగమిటు బహుమానము గొనయజమానుఁడొకఁడు
దక్షిణకై బకధ్యానమ్ముసల్పుచుబండితమ్మన్యుఁడౌ బ్రహ్మయొకఁడు

సకలక్రియలబృథగ్జనములనియమించిదంభుఁడై తిరుగునధ్వర్యుఁడొకఁడు
కడుపుఁగూటికై కమురుకంపునకోర్చియుక్కిరిబిక్కిరౌహోతయొకఁడు

శ్రుతులసారంబుఁదెలియక క్రతువులందు
బశువులఁజంపి సౌఖ్యమల్పంబుఁగొందు
రుచితమెఱుఁగక యిదియెవిధ్యుక్తమంచు
క్రూరకర్ములకుం దయదూరముగఁద.

సీ. మొగినహింస్యాత్సర్వభూతానియని శ్రుతినాదరింపక పశుమాంసభక్ష
ణమునకట్టియధమమంత్రానుసారంబుగ నలసీచకులమెల్లమ్మ్రోరకు
బలుకుచ్చుతెఱఁగున బండితమాన్యులై విప్రులమంచును విఱ్ఱవీగి
జన్మంబునం బేదజంతువులంజంపు కటికవారలకును గలదెముక్తి

ఉపనిషత్తులుశ్రుతికాంత కూర్ధ్వభాగ
మందహింసను స్థాపించునదియెమోక్ష
కనుడధఃకాయమాపెకు గర్మకాండ
మాని పశుహింసఁజెల్పు నపాసమచట.

గీ. చెరుకుతీపియనగఁ జేరియద్దానిని
వేళ్ళమోయ నమలు వెడఁగుపగిది
వేదవాక్కులెల్ల విధులని పశుహింస
సలుపు కూళ భోగములనుగోరి.

సీ. యజ్ఞము మోక్షదాయకమగు పశుహింసవిధిచోదితమటన్న వేదవాక్కు
లన్నియు దానమ్మియజమానుడెంతయు సాహసధైర్యవిజ్ఞానములను
మానవులనుబట్టిమరియూపములగట్టి ముక్కుసెవులొన్నిరుమూసిచంపి
వపదీసియగ్గిలోపల వేల్చితాగూడ నంత్యహోమంబుగానగ్నిలోన

బడిమృతింబొందవలెనని నుడువుశ్రుతుల
జెనటులిప్పుడలక్ష్యంబు చేసితముకు

ప్రాణములుబెల్లమని సోమయాజి పేరు
లొందమేకల గోయుచు నుందురకట.

గీ. క్రూరులై మాంసముందిను కొందఱు ఖలులు
పశులజన్నంబులంజంప వలయుననుచు
శ్రుతులనొకకొన్ని బన్నిరి చూడదొల్లి
నుండి యవివేకులటు చేయుచుండి రహహా.

మారువ—చతురస్ర

ప॥ సత్యదయలబోగొట్టు మనుష్యుల-జన్ముడూరకపోనిచ్చునా।
అ॥ నిత్యముఘోరనరకములబూని-నిఖిలబాధలంబెట్టునుగాని ॥స॥
చ॥ అత్యంతకృపాసముద్రుడైనీ-లాచలమందవతరించుబుద్ధుడు।
ప్రత్యహమునా స్తిధర్మ్మపయూ-పరయనిబోధింపవినకపోగరున ॥స॥
౧ అరయనాత్మవత్సర్వభూతాని-యః పశ్యతి సపశ్యతి యని।
కరముఘోషించుభగవద్వాక్యము కారణంబుబెడచెవిబెట్టదరా
ధరణిలోన భూతదయలేనియా-నరునియందుగల్గు నితరధర్మ్మము
పరికింపవృథానీర్లేనిచెరువు-చెరువ నేలరిత్తగామారువ॥స॥

సీ. ఉత్తములగువారలుర్విలో దలిదండ్రిమాటలకుంజవదాటలేరు
పెద్దలబొడగాంచి వినయంబుగన్పర్తు రార్తులకు న్హితమాచరింత్రు
కలనైననవ్వులకైనగల్లలువల్క రొరులగొప్పంజూచియుల్క రెప్పుడు
ప్రాణిహింసనుజేయరే నెపంబుననైన దమకులాచారము ల్దప్పబోరు

వ్యభిచరించరు కొనరుదుర్వ్యసనములను
జ్ఞానులవుదురు సోమరుల్గారు గర్వ
మందరుబ్రతికెదరు స్వకష్టార్జితముగ
నీశ్వరునిగోర్కెమాని భజించుచుండ్రు.

ఉ. ధాత్రినిభర్తకున్మరియు దక్కినబంధులకున్మహాయశః
పాత్రతగల్గజేసి యిరువంకలవంశజనంబులం దిహా

మాత్రసుఖంబులన్నిఁ బీ మోదముగాంచినపుణ్యసాధ్వి సా
విత్రితలంపువచ్చె సరవిన్సుజనావళినెన్నునామదిన్.

గీ. పుణ్యదంపతులలోన వన్నెకెక్కి
పుడమిసావిత్రి సత్యవంతుడును మిగుల
నిఖలసాధుజన స్తవనీయులగుట
వారిచరితంబు పల్కెదవాసిమీర.

మంజరి — భైరవి

తొల్లిమద్ర దేశమునకువిభుడై దొడ్డనృపతియొకడుండెన్
వెల్లసిగ నశ్వపతియనునాతని పేరుజగంబుననిండెన్
ఉత్తమక్షత్రవంశజుడాతం డురుశౌర్యధైర్యధనుడు
నోత్తర్యుండు మహావిభవయుతుం డఖిలనృపులందుఘనుడు.

సీ. పేదసాదలనెల్ల వెదకి వెదకి తల్లిదండ్రులవలె మేటిదయనుబ్రోచు
నవివేకమునవివిధాన్యమతస్థుల నిరయభాజనులని నిందసేయ
డేజీవమునకైన హింససేయనర్వడు సకలభూతములందుసమతబరగు
కలనైన దబ్బరవలుకడు మరి యేకపత్నీవ్రతుడుదీనబాంధవుండు
మచ్చునకునైన నేమహామహునిరాజ్య
మునను మాంసాశనులు త్రాగుబోతుజనులు
లేరో వ్యభిచారులుంగానరారో యట్టి
యశ్వపతివంటి రాజెన్నడైనగలడె.

క. అడిగిన లేదన దర్థికి
బుడమిన్ శరణన్న శత్రువున్ గావాడున్
గడుమంచివా డరికిలోం
గడువ్యసనములబడ డట్టిక్ష్మాపతిగలడే.

క. ఎంతయు విభవముగల్గియు
గాంతామణితోడ జిరము కాపురమునదా

సంతోషించియు, దుదకుఁ
సంతానము లేక యతఁడు జాలిఁ బడె నిటుల్.

వసంత — చతురశ్ర.

ప॥ కాలము వ్యర్థము-గాఁ గడుచుచుండెఁ।
గటకటా సంతతి-గాంచనైతినా ॥కా॥

అ॥ చాల పితృకులము-సంతసిల్లఁగాన।
సాగు టెటు మద్వం-శము జగమందున।

చ॥ హా! కొడుకు లేని నా వైభవ-మడవిఁ గాచు వెన్నెల చందమాయె।
నేలఁ గొడ్డు బ్రతుకు నాకింక నే-నిహపరంబులకు దూరమైతినా ॥కా॥

౧ కొడుకులు కూతులు గోడండ్రల్లురు-గడు నింటి నిండఁగల ధన్యులు।
పుడమిం దొల్లిటి పుట్టువం దెపుడు-తడబడి చేసిన తపమెట్టిదో।
యెడ తెగని యీ చింత నాకంటె నిల్లాలి కెక్కు-డుగదా శివశివ।
కడకు నలుగురిలో నవ్వులాయె-కాపు లేని మా యావనవసంత ॥కా॥

సీ॥ కొడుకు లెందరటంచు గోత్రవారెవరైన నడుగ నేనేమని నుడువువాఁడ
వడుగులు పెండ్లిండ్లు బుడుతలకొనరించు చుట్టాల నేనెట్లు చూడఁగలను
సాలంకృతముగఁ గన్యాదానముం జేసి యీమేను దరియింప నోమనైతి
నాకుఁ గల్గినవిద్య నా రాజ్యమంతయు నెవ్వానికిఁక నప్పగించఁగలను
కడుపు ఫలియింపకుండిన కారణమున
నెంతయున్నంతచే కృశియించుచున్న
ప్రాణనాయిక నెటు సమాధానపరతు
నేను బున్నామనరకంబు నెట్లు గడతు.

మంజరి — మారువ.

అనుచు జింతించి తమకులదేవత-యైన సావిత్రిఁ గూర్చి
యనఘనవ్రతుండై తపమొనర్చె-నఖిలక్లేశములకు నోర్చి

అంతగొన్నాళ్ళకతని ప్రేమాల్ప్రబ-త్యక్తమయ్యెనొకరాత్రి
వింతగాగభక్తులపాలికల్ప-వృక్షమైనసావిత్రి.

సీ. చేమంతిపూవుగశీతాంశుగేలించి యొప్పుగ గగనంబుకొప్పుబెట్టి
తారలన్మల్లెలచేరుచుక్క-సమర్చినుదుటిపై సూర్యుడనొట్టుదిద్ది
చందోయిగామేరుమందరములజేర్చి జలధితరంగముల్వళులుగజేసి
రోమావళిన్వనస్తోమంబుగావించి ఘనజఘనముభూమిగానొనర్చి
తనయరక్కా-యమఖిలపాతాళమగుచు
నశ్వపతిజ్ఞానదృష్టియం దవతరించె
విశ్వరూపంబుతోడుత వేదమాత
పాలితాశ్రితవర్గ సువర్ణదుర్గ.

క. అంతటనశ్వపతియు మే
నంతగగుర్పొడుమగ బ్రమదాశ్రులొదవగా
సంతోషాద్భుతభయముల
నెంతయుజగదీశ్వరి న్నుతించెనిటువలెన్.

కేదారగౌళ—చతురస్ర

ప॥ ఇంతభక్తవాత్సల్యమునీకే-యెంతయుదగునమ్మజగదీశ్వరి॥ఇ॥
అ॥ సంతోషించితినేటికినాదగు-జన్మముదరియించెనాహాయమ్మ ॥ఇ॥
వి॥ ఎంతటివారైననీదుమహిమగ-నింతయుదెలియగలరెయాదిశక్తి
యింతకునీదయలేకనిన్నుగన-నెవరితరమెతల్లిత్రిపురసుందరి ॥ఇ॥
మపనిధపమగరిగారితకటర్ఝుణు । నిసరిమరిమపనితఝొంతధిమిగధి
సరిమరిఝుణుత ఝొంపనిధమ ।తకదధిగిణతతదధిగిణతదధిగిణత॥ఇ॥
౧ ఇలలోనినుగాంచునతనికిం-గలలోనైనగలదెయఘము ని
టలలోచనీభవమోచనీ-భళియధరజితబింబజగదంబ।
కలుషహారిణీశోకతారిణీ-కాళీచంచరీకచికురాళి।
పొలుపుగనాప్రేమదీరునటునిన్-బొగడగలనె శ్రీకేదారగౌళ॥

నిధాపనిధపాధమ పమాగరి । తఝ్ఝుంకిటతఝ్ఝుంకిణాంతకుందరి ।
పనిసరిమామామగరిస । పాపాపపగరి సాసాసాధ । తళంగుతక
దధిగిణతోం-తళంగుతకదధిగిణతోం-తళంగుతకదధిగిణతోం ॥౩॥

సీ. కంటికిరెప్పట్టుకడుజాగరూకతం బిల్లలగనిపెంచుతల్లివీవు
అన్నదమ్ములగనిపెన్నిధులని కూర్మిలెక్కించు నక చెల్లెండ్రునీవు
నాయమ్మనాయయ్యనాకన్న వారని గొబ్బునప్రేమించుకూతువీవు
ప్రాణంబులన్నియు భర్తకర్పించి యిల్లాలిగా పాడుభార్యవీవు
కార్యహేతువులీవు జగమ్ములీవు
నీవెయంతయు నద్దియుంగావునీవు
నీదుతత్వంబు దెలిసి వర్ణింపదరమె
యాశ్రితజనార్తిభర్గ మాయమ్మదుర్గ.

కేదార—రూపకము.

ప॥ నిన్నువినా దిక్కెవరే - నిఖిలలోకజననీ ॥ని॥

అ॥ కన్నకరువుదీరగనిను - గంటినెంతధన్యుడనో ।

చ॥ ఎన్నగహరిహరాదిసుర - లీవాశించెడిబొమ్మలు
నన్నునీదుదాసునిగ న - నారతముంగాపాడుమ ॥ని॥
పప్పమగమ్మ గరిగ్గరిస - రిసనిన్ని పసా నినిసాసరిగమ ।
సరిగమగరిసని పనిసరిగమగరి- నిసరిగమగరిస సనిరిస గరిసస
తద్ధిగిణత తద్ధిగిణత తద్ధిగిణత॥ పైకాలము.

౧ నీదయగల్గినవారికి - లేదసాధ్యమెందైన ।
నాదిశక్తినీభక్తుడె - యవ్యయానందమందు ।
నాదైవము నాతల్లియు - నాసర్వము నీవె నిన్
మోదముతో బూజించెద బొగడెద శివకేదారమ॥ని॥
(పైకాలము) సపపామగమగ రిమమాం గరిగరి సగగారిసరిస।
నిరిరీసనిసని పసపానిపనిప నినీపసపానిరిరీసగరిమగారి।

సాస్సనిధప నిస్నిధపమ దాద్దపమగ పాప్పమగరి।
తాకిటతక తరికిటతక తోంధధ్ధిగిణత ॥ని॥

దండకము.

జయజయజగదంబ నీలాలకస్తోమరోలంబ దంతచ్ఛదస్ఫారబింబా కనత్త్రైస్వరతోద్యన్నితంబా సదానమ్రసర్వామరోద్దామరత్నఃకదంబా స్వభక్తావలంబా నినుఁ స్తోత్రముఁ సేయ నేనెంతవాఁడఁ భవాంభోధినిర్మగ్నుఁడఁ మూఁడులోకంబులన్నివె తల్లి భవన్మాయచే స్వప్నమందెట్టు చిత్తంబునఁ లేని విశ్వంబు సత్యంబుగాఁ దోచునో యట్టుల న్వాంఛియు న్నీటిలో బుబ్బలెట్లుబ్బుచు న్గొబ్బున న్నాశముం జెందునో చూడ నీయందె యాతీరుగా నీజగజ్జాలముల్పుట్టి గిట్టుఁ మరిన్నామరూపంబుల న్భేదముంబొంది నానాఘటాకారతఁ బొల్చుచున్నట్టులో దేవి యీజంగమస్థావరద్వైతభావంబుగా విశ్వరూపంబున న్నీకు నీవేవిలాసంబునఁ దోచినట్టుండియుఁ నిత్యభూమస్థితిఁ సచ్చిదానంద తత్త్వంబుతో నున్న నీయద్భుతాధ్య ప్రభావంబు నూహింపనెంతేసి వాఙ్మనసుం జాల రోయమ్మ నేనెంతవాఁడన్దలంపంగ నీభక్తులౌ వారికీ వేసము స్త్రప్రపంచంబుగాఁ దోచుచున్నావు నాతల్లి నాతండ్రి నాసర్వబంధుస్వరూపంబు నాలోకము న్నాదు దేహంబు నాజీవము న్నీవె నీకన్న వేరున్నదే నిన్ను నేనెంతవర్ణించిన న్నాదు ప్రేమంబు కాసింతయుం దీరదే నేఁడు నేతుంమహాదేవి నీలోనసం జేర్చుకో యేలుకో నన్ను నీదాసునింగా ద్వరఁ వేదమాతా నమ స్తేనమ స్తేనమః॥

చ. అని వినుతించు నశ్వపతి కంబ ముదంబున నోయివత్స నీ
యనఘతపంబు మెచ్చితి మదంశమునంజనియించు నీకు ది
న్నని యొకకూఁతు రాపెవలనం దరియింత్రిరువంకవారలెం
దున జయమబ్బు నీకనుచు దుర్గ తిరోహితయయ్యె నయ్యెడన్.

మంజుగతి—జంఝోటి.

అంబదయనందియశ్వపతియుగా - హాఁ స్వ్రమ దంబుననొప్పెఁ
ఇమ్మగగొన్నాళ్ళుజరుగనాతని - యిల్లాలున్నెలదప్పెఁ

చుట్టపక్కములుసంతసపడనా - సుదతిగర్భముఫలించెం
నెట్టనమంచిముహూర్తమందునా - నెలతకూతురింగాంచెఁ.

గీ. తల్లిదండ్రులమోద మెంతయును హెచ్చ
బిల్లనానాట హాయిగ బెరుగుచుండె
బుణమి సావిత్రీవ్రతమున బుట్టెగాన
వెలది సావిత్రియను పేర బిల్వఁబడియె.

### కీరవాణి—రూపకము.

ప॥ దానివయసు చక్కదనము - దరమావర్ణింపగ నల ॥దా॥

అ॥ చానలలోమాముద్దుల - సావిత్రికిసాటిగలర ॥దా॥

చ॥ మేనిచాయముంగురులు - మేల్మిబంగారునిరులు।
కౌనొప్పుచిన్నపిసికెడు - కందోయిపెద్దచేరెడు ॥దా॥

౧ కమ్మతేనెబావియ - క్కావిమోవిఠీవి।
జుమ్మావయ్యారియోర - చూపుమరుకటారి।
ఇమ్మెయివర్ణనచాలు - నెందుకుగోటివిధాలు।
నమ్మవలయుద్రిపురసం - దరియెయక్కీరవాణి ॥దా॥

సీ. అఖిలకళాప్రౌఢనందియుసుంతయుంగర్వంబుదెలియనికమలగంధి
జగదేకమోహన సౌందర్యఖనియయ్యు నద్దముచూడనిముద్దరాలు
ఒగిరాజుకూతురయ్యునుభృత్యులన్నిరసనముచేయనిశుద్ధసత్వమూర్తి
అతిసుకుమారాంగియయ్యునార్తులజేరి పనిబూనిరక్షించునెనరుకుప్ప

దానమువ వేల్పుటావు సత్యమ్ముప్రోవు
మెరుగుమరుదంతి కల్కులమేలుబంతి
శీలవుంగొట్టు ఖలులకు జెంపపెట్టు
ఎలమిసావిత్రి కెనగలదే ధరిత్రి.

మంజుగతి — భైరవి.

పొలతికిదగువరునికై యశ్వపతి- భూవిభులబరీక్షింప।
గులరూపవయశ్శీలములనాపె- కున్సరిలేరుదలంప।
తమపటములనంపించు చెందరో- ధరణీవిభులుతల డిల్లఁగ।
సమాధానపడకా పితంద్రియూ- జాలకుండెతనపిల్లఁగ।
అంతదనకునచుకూలపతి యొట్టు- లబ్బుననుచుసావిత్రి।
చింతించుచుగలగాంచెసిటాను- స్నిగ్ధగాత్రియొకరాత్రి॥

సీ. బిరుసునీలంపుటుంగరములవలెనునుంగురులు పిన్నొసటిపై గునిసియాడ
ఆలచిప్పలబోలు వాలుకన్నుంగవ కొనలవెంబడిమంచి నెనరుజింద
ముప్పిరిగొన్న మేల్పుత్తడిమూపున బటీతంపుగంద్రడగొడ్డలివెలుంగ
మోము చందురునందు మొల్క మీసలుకప్ప చిరునవ్వువెన్నెలచాలగు
చుండ। తల్లిదండ్రులు ముసలిముద్దలు గలిగిన
సత్తలన్మొయుగంపను నేలడించి
జుకహూడించి తీయపంశులను జలువ
నీడదినిపించు నొకరాచకోడెకాని.

ఉ. కాంచినయట్టులెంతయును గారవమొప్పగ బ్రాణనాయకీ
మంచిమరందపానమిడి మామకునత్తకుదృప్తిచేసి క
ల్పించుముపూలపాన్పు మరివీచుము చల్లనిగాలి నేను గా
వించెదపాదసేవ యనుచింపుగ నాతడుపల్కినట్టులుఁ.

క. తానుంగూడ నతసిదన
ప్రాణేశ్వరుగాదలంచి భయభక్తులతోఁ
బూనితదాజ్ఞ సలుపుచా
లోనిద్దుర మేలుకాంచి లోలేక్షణయుఁ.

గీ. తనకు గలలోన నాథుడై తారసిల్లు
నతసిహాసంబు పలుమరునచ్చుపడగ

చిత్తమందునతలపోసి క్రొత్తవలపు
తత్తరంబున జిగురింప దలచినట్లు.

నాటకురంజి — రూపకము

ప॥ ఔనునీవేనానాథుడ-వైతివింతనుంచి ॥ఔ॥
అ॥ కానవమునునాకలలో-గన్న పెన్నిధానమా ॥ఔ॥
చ॥ నీనగుమోము పసందు-నిక్కపుచందురుడందు।
నీవిడువాలుకందోయి- నెనరుజిందుశాబాషోయి ॥ఔ॥
౧ అందమైననీదుమోవి- యందగలనోకో।
కందోయికరువుదీరనిం-గందునెప్డోకో।
సందిటనిన్నిరికియుంచి సరసములాడదలంచి।
యందెవతేయుండెగోంజి-క్రిందినాటకురంజి ॥ఔ॥

సీ. నీదగుపితృభక్తి నీమృధర్మాసక్తి నీసత్యమధురోక్తి నీకుదగును
నీవాలుకందోయి నీపంచమస్థాయి నీచిరునగుమోయి నీకుదగును
నీసింహమధ్యమ్ము నీజ్ఞానవిభవమ్ము నీదుబాహుబలమ్ము నీకుదగును
నీపెన్నుదుటియొప్పు నీయురమ్మునవిప్పు నీదునొక్కుకొప్పు నీకుదగును
చక్కదనముగ బరాక్రమసద్గుణములు
నలువ యందునె పరిపూర్ణముగ జేసె
భళిరనీవంటి యుత్తమభర్తగల్గు
రమణియేజుమ్ము త్రైలోక్యరాజ్యలక్ష్మి.

ఉ. ఎందుకునిన్నువంటిజగదేకమనోహరమూర్తినాకలన్
బొందుగదోచి నాదుమనమున్వడిదొంగిలిపోయెనక్కటా
యెందుకుతెల్పవచ్చు నినునెట్టిక కన్గవవిందుగాగ గన్
గొందు ననంగుడేయు పువుగోలల కింతటివాడియున్నదా.

గీ. అంత సర్వకలావేత్రియాటదాను
గలనుగాంచిన యాయందకాని జిత్రె

పటమునన్ వ్రాసి సావిత్రి బాగుమీఱ
తనదు చెలికత్తెతోడ నిట్లనుచు బలికె॥

ఆనందభైరవి—త్రిపుట

ప॥ ఇతఁడెవ్వఁడో కాని- యింతీ నిన్న నాకలలో।
నేఁగుదెంచిన వీఁడే- మారాకారుఁడే॥యి॥

అ॥ అతివరోనద్ధనయి- ల్లాలిగ భావించు ద।
యార్ద్రకోమలచిత్తుఁడే- ధీరోదాత్తుఁడే॥యి॥

చ॥ అతివృద్ధులతలిదండ్రులఁసీ- యందకాఁడ కటజాత్యంధులు।
సతతము ఘోరారణ్యములో- సంరక్షించెడి మహానుభావుఁ॥డి॥

౧ ప్రాణనాయకీ చేరరమ్మని నను బిలిచి।వలసి సందిటఁ గ్రుచ్చెనే
ముద్దులిచ్చెనే।ప్రియములు కరించియే మఱి యుండఁగ- నెంతో వింత
కుడాసెనే యేమో సేసెనే।వీనిజూడకున్న నా యుసురు- వీసమైన నిక నిల్వబోదు
తానే మితలచెనో మత్కులదైవతమగు నానందభైరవి॥య॥

సీ॥ మొకరితుమ్మెదలనారోప్చసినయట్టులు ముంగురులొప్పసటిపై ముద్దులూర।
తెలిదమ్మిరేకుల దెగడు వాల్గందోయి నెమ్మియునోరుఫు నెనరుదెలుప।
పలుచాలు మల్లెమొగ్గలఁ చివుర్వాతెర కాగ్జొంపము బవిరిగడ్డము మఱ।
కుంచపు మొదలటు గొప్పమెడయు బెద్దతలుపు వలెఁ ద్రొమ్ము తనరుచుండ।
భళిరముంగాళ్ళదాటు చేతులును మఱియు
నడుము సిసికిటనిముడు కుందనపుచాయ
యొడలు తిన్ననియేరాసి యొడ్డుపొడవు
ఆడదేమితనికి మగవాఁడె వలచు.

సీ. కందున్న పున్నపు చందురుగాదంటి మోము వీని మోమున కుపమయేది
యబ్జములావునటన్న నికఁడుందోయి కగునెచ్చట నిదర్శనాతిశయము
పన్నుతొండమ్ములిస్సివంకలన వీని హస్తమ్ములకు నుదృష్టాంతమున్న
మరియనంగుండగు మరునికి తనితోడ సకియరోసుంతైన సమము దెట్లు

సహజసద్గుణ సౌందర్యశాలికైన
సతతదోషాధిక కురూపయుతునకైన
చానయొందు కలంకార శాస్త్రగరిమ
యింక నీయందకాని వర్ణించునెట్లు.

మ. నెలతా నిక్కముగా నితండు కలడేనిన్ వీనితో నాకు బెం
డిలియా వేగను తప్పకుండునటులన్ సిద్ధింపకున్నన్ బరున్
గలనైనన్ వరియింపజాలను మఱిమద్గాఢపంకేరుహా
మ్నలు జింతింపుచు భక్తియోగమున నేమోక్షంబు సాధించెదన్.

మంజరి — జెంఝోటి.

కావున నిప్పటము నా తండ్రికి నన్బర్చి నీవు వేగ
నావిధము దెలిపి యాతని వేదుకం బంపుమయ్య యొలనాగ
అనగనా పెచెలికత్తియశ్వపతికత్తెరగున్ వినిపింప
వినియచ్చెరువశిచిత్రాకృతిగని పృథివీశుడు యోచింప
అంత సర్వజ్ఞుడౌ నారదముని యచటికి దైవవశమున
సంతసమున నారాయణభజనము సల్పుచు రా వినయమున
ధరణీశ్వరుండు సాష్టాంగముగా దాపసేంద్రునకు మ్రొక్కి
కరములు మొగిడ్చి యిట్లనె జిత్రము గన్పర్చి చింతజొక్కి.

సీ. అయ్యయ్యయీతనిస్వప్నమందు నాకూతురు కాంచి యెంతయును మో
హించెనకట। జాత్యంధులౌ వృద్ధజననీజనకులను గాపాడునట ఘోరకా
ననమున। నిమ్మహాత్ముకు వీని కెవరైన సాటిగారంట సౌందర్యపరాక్రమ
ములు। వీనినిదక్కొరుం బెండ్లాడనని యుక్తవయసు వచ్చిన కన్య పట్టుపట్టె

ఏమి సేయుదు గలనిజమెట్టులౌను
ఈవు సర్వజ్ఞుడవుగద యెచటనైన
నిట్టి పుణ్యాత్ముడున్నాడ యెఱుకపర్చు
మనగ జిరునవ్వునవ్వుని యనియెనిట్లు.

బేగడ — చతురస్ర.

ప॥ ఎందుకీతఁడు కలఁడుగాని యల్పజీవి॥ యెం॥
అ॥ సందియము లేదు - సత్యవంతుఁడితఁ॥ డెం॥
చ॥ అందమునఁ బిత్రుసేవా - నందమునఁ గనికారవు
డెందమున భళిభళిరణ - మందితనికిసాటి లేరైన॥ నెం॥
౧ శారదవిసాగికష్టపడుఁజోగి - పారుటాకుమీఁద బ్రతుకుచుండుఁ పేద।
వీరుఁడగుఁ సొగసునన ల - మారునగుఁ నీసుత కెటు।
కోరదగుఁ జేరిపెట్ట - జాలఁడు బేగడ॥ యెం॥

మ. అరయంగా నృప రాజ్యదంపతులు జాత్యంధుల్ససాళ్వాధిపుల్
సరిపుణ్యాత్ములు దైవయోగమున రాజ్యభ్రష్టులై సప్తవ
త్సరముల్నిండిన సత్యవంతుఁడను పుత్రశ్రేష్ఠుతోఁ గూడ దు
స్తరవింధ్యాటవిలో వసింపవలసె స్వశత్రుల్నియోగింపగాఁ.

గీ. నీదుకూతురు కలలోన నిన్నఁ గన్న
యాతఁ డాసత్యవంతుఁడే యితని కాయు
విర్వదేండ్లిప్పుడందు బదిన్మిదిచన
నింక నీయిష్టమని ముని యేగె నంత.

మంజరి — నాథనామక్రియ.

నరపతియుం దనకూతురుకలలో - నంగను సత్యవ్రతుఁడు
పరగనిక్కముగనుంటకునద్భుత - పడియాబుధసన్నుతుఁడు
అంతఃపురమున లీలావతియును - నాత్మపత్ని చదివింప
వంతపై కేదోచనీకగారివి - వాహాము చెలులునుతింప
జనువుచున్న పుత్రీరత్నమున - శ్వపతి కౌగిటం జేర్చి
ముదమున నిట్లనె దళుక్కుచెక్కిళ్ళ - ముద్దుకొనియాపెగూర్చి.

గీ. అమ్మ నీవు కలంగన్న యతఁడు నిజము
వింధ్యకాననమందుండు వీరుఁడంట

నారదుఁడు చెప్పె సుగుణసౌందర్యములను
సాటిలేకట యితని కిజ్జగమునందు.

ఉ. ఈతని సత్త్వవంతుఁడని యెల్లరు నందురు క్షత్త్రబాలకుం
డాతత బాహువిక్రముఁ డనయం బతివృద్ధుల దల్లిదండ్రులన్
బ్రీతిని బ్రోచు నీతఁ డడవిన్ ఋషిమిత్రతనుండుగాని హా
యాతని కాయు వింకకట యేఁడులు రెండట యేమి సేయుదున్.

క. గాపునదల్లీ యితనిన్
భావింపక చిరము బ్రతుకు వరు నింకొకనిన్
సేవించుమనఁగ నిపుడు ల
జ్జావిస్మయఖేదములను సావిత్రియనెన్.

భవప్రియ — రూపకము.

ప॥ మారుమనువు లేదు తండ్రి - మనసంతోషము స॥ మా॥
అ॥ వేరకోరతగినయట్టి - విభుఁడీడే యితనివిడచి॥ మా॥
చ॥ ఈరాకొమరుఁడు ననల - నేలుకొని యుపేవితోఁడ।
నారయ కాపుర మొకక్షణ - మైనంజాల దేవెయ్యేల॥ మా॥
౧ ఎట్టిధన్యురాలనో - యీతఁడుంటని మా।
గట్టిగనీదయుగల్గ న- కాలమృత్యువెట్ల చేరు।
అట్టులఘటనాఘటనన - మర్థతినొప్పెడు దేవత।
యిట్టులనమ్మియనమునలసి - కేలువిడుచున భవప్రియ॥ మా॥

ఉ. కోరనికోరె కాఁగాఁగల సత్కులశీలవిద్యుఁడు క్షత్త్రియోత్తముం
డారయ సూనృతవ్రతు డహర్పతితేజుఁడు కోటిమన్మథా
కారుఁడు నన్ను గూడియు నకారడ విన్నిజమైనయష్టత
చ్చారుతరాయు వింక గొనసాగక తీరదు తండ్రి నమ్ముమా.

గీ. కనకదుర్గయు మనపాలఁ గల్గెనేని
యరయ సాధ్వీకిమాహాత్మ్య మలరునేని

యితడుచిరజీవియగుచు నన్నేలగలడు
వేయుడువులేలతండ్రి నన్నీనికియ్యు.

మంజరి — కన్నడా.

అనవినిధరణీశ్వరుడుందననుత - యన్యునొల్లదనియెంచి
కనకదుర్గచెప్పినదెల్లనిజము - కాకపోదనితలంచి
కూతురుందానుభార్యయున్నేద - మాతపై భరముఁబెట్టి
పూతయశులుబయలుదేరిరిమంచి - ముహూర్తమునంబసిగట్టి.

సీ. చెవులకుజల్లగజెలఁగికోయిలకూసె సందడిపెంచి బాజాలుమ్రోసె
కన్నెవేపయుదొంగర్గున్నసమర్తాడె జలివేంద్రదాపునసంతగూడె
కమ్మనామిడితోటకాపులపనిహెచ్చె బిల్లగాలులుమురిపించివచ్చె
గొడుగులుజోళ్లిండవిడిచిముడిజల్లార్చెదాటిముంజలుకడుదప్పిదీర్చె
కారడవివెల్లె బడవపికారుగల్లె
సందెలింపాయె గోగిళ్లుసడలిపోయె
ప్రొద్దులేపారె మాపులుపొట్టినారె
ఆమనిమొదలుపట్టె బలిహారియుప్పుట్టె.

ఉ. అంతటసత్యవంతుడు మహాటవిలోనొకవేటపోతు న
త్యంతరయంబునంజెలఁగి వ్యాఘ్రఘనాస్యమునుంచికాచి తా
నెంతయులేతపచ్చికల నిర్రికిమేపి భయంబునాపి వి
శ్రాంతియొసంగి సంతనికరంబుమెయిం దగఁబోసెనిట్టులన్.

అఠాణా — రూపకము.

ప॥ ఎందుకింతకనికారము - డెందమునీకేమికార్య॥ మెం॥
అ॥ ఎందైనన్నిపురాజ్ఞ - నెవరితరముతప్పింపగ॥ నెం॥
చ॥ అందముగాభూతంబుల - కన్యోన్యంబాహారము।
సందియంబులేదిదిసహా - జంబుసృష్టిలోనగావున॥ నెం॥

౧ నీకునిప్పుదిగబిల్చు-నీటినగ్గితెగగాల్చు।
నారయ నిబులమ్ములైన- నవి రెంటనగ్గసినిల్చు।
ధారుణిలో హింసయుదయ- కారణము పరస్పరంబు।
నూరకుండు మీక్కి-డుల- నున్నదిద్దైవముతానా॥ యెం॥

సీ. ఎట్టివూరకలైయైన జెట్టుకాయద్రుంపఁజెల్లపుచిప్పులై నికొక్కలేచు
ఈగలన్నాభధించియింతయుగోర్కెతో దేనెపట్టులఁజీయబూనుకొనవు
దవ్వులనుండియందంబగుపూలుగన్గొనుచుందువుకానికోయబోవు
తోడకిన్నీపైవచ్చుదుష్టజంతువులజంపనొప్పవు నేర్పునదప్పుకొనెదు
ఆత్మవలెనీసమస్త చరాచరముల
నెంచిప్రేమించునీకు హింసించవగిస
వస్తువెయ్యది యింకెట్లుబ్రతుకవచ్చు
గటగటా దయకన్నను గష్టమేది.

సీ. పసిపిట్టకఁదమ్ముద్దుగునిసెకి గున్వాన దేలసాఖువశేగయెగరనన్న
పచ్చగజివురించిబలసిన ఛోంకలకెగబ్రాకి మేకపోతేలమేసె
నీటియుద్ధునద్రుళ్ళి పాటబాడెనుకప్పజెట్టిసి బామేలబట్టమింగె
కొండనుఢీకొనికొమ్ములనిదళించు నేన్గును సింగమదేలచంపె
ఇజ్జగంబున నన్యోన్యహింసవలన
బ్రబలుభూతంబులిది స్వభావంబుగాన
గాని ప్రకృతి విలక్షణకార్యమైన
యీశుతత్వము దయ నాకిదెట్లువచ్చె.

ఉ. జంగమజీవులెల్ల మరిస్థావరభక్షణజేసి పెద్దలు
పొంగ బరస్పరంబు హితము ంబ చరింపుచు చావులేక సి
ష్ఠంగొని దైవభక్తులయి జ్ఞానవిభోగములన్సమానులై
రంగుగనున్నయుష్టు భళిరాసుఖయించెద నెమ్మనంబునన్.

క. ఈపిచ్చితలపులేల యు
మాపతియోటునిణయించె మరియట్టులగున్

హాపరమేశ్వర యదె నా
కై పిలుచుచున్న వారక్కటా తలిదండ్రుల్.

శేనా — ఏకతాళము.

ప॥ అయ్యోనన్నుగన్నతల్లిదండ్రులారా మీకింతవచ్చెన॥ య్యో॥
అయ్యో యనగనొకడైన బంటులేడ॥

అ॥ వెయ్యారువిధములసామంతులెల్ల వినుతిసేయ పేరోలగంబుండి।
చయ్యనసాళ్వదేశమేలుచుండు-సర్వజ్ఞులు మీకుసాటిగలరె ॥యయ్యో॥

౧ ఏమనందు దుర్విధికిగుఱుతు గా-నెట్టిదెచ్చెనిప్పటికి।
భూమిలోనబుట్టించివారినే బొందునిడుమలెప్పటికి।
వేమరుగానగష్టాధీనమైతిరి శేనా॥ యయ్యో॥

సీ. ఇంతటిమంచివారిట్టివిద్వాంసులు మీరుజాత్యంధులై మెలగ నేల
పేరూరులేనట్టిపేదవారలుగాక మూర్ధాభిషిక్తులై పుట్టనేల
పనికిరామనియొక పట్లనుండక కటా దివ్యేక్షణంబుల జగమేల నేల
దుష్టశత్రువులచేదుష్కర వార్థకంబున నిట్టిదుర్దశబొంద నేల
ఇంతచిత్రమొకో పరమేశ్వరేచ్ఛ
మిమ్ముదలచినకొలది మనమ్ముకరుగు
నన్నుబోలిన నిర్భాగ్యుగన్నమీకు
సంతసమున సుఖమెట్లుండునక్కటకట.

సీ. స్వర్ణసౌధంబులోపలనుండువారి బందిలిపాకనివాసమయ్యె
పట్టువస్త్రంబులగట్టువారికి జెట్టులపట్టలుబట్టలయ్యె
శాల్యోదనంబుభక్షణసేయు వారికెండినధూళిదుంపయుండిండియయ్యె
సామంతరాజసంస్తవమువినెడి వారికీయడవిరోదలాలించుటయ్యె
అనిమిషులుమెచ్చునట్టుల నెనుబదేడు
లంతసామ్రాజ్యసంపద ననుభవించి

యీమహాత్ములు తుదకట్టి యిడుమగనిరి
కాలమొకరీతి నెవరైన గడుపగలరె.

గీ. ఇట్టులా రాచకొడుకు జింతించుచుండ
సంతజతురంగబలముతో నశ్వపతియు
దనదెసకు శంఖకాహళధ్వనులతోడ
రాగనుంగొని యీప్రకారముగ దలచె.

క. మారాజ్యము గైకొని మ
మ్మీరీతింగానకనిపి యిన్నాళ్ళకు మా
వైరులు నాయభివృద్ధికి
నోరువకేటువచ్చుచుండిరో మేలుభళీ.

వాచస్పతి—రూపకము.

ప॥ ఐనగాని నేజయింతు - నవలీలగా ।
అ॥ కానలంపుమమ్మిట్టుల - గష్టములకుద్రోయువారెవ॥రై॥
చ॥ మానుగదపస్సుచే శివు - మన్ననవడసినదివ్యా
స్త్రానూనాగ్నిజ్వాలల - నంతకునైన్మరెవరి॥ నై॥
౧ భళిభళితగినసమయమిది - పౌరుషముంగనుపర్చగ।
బలుతపమునననున్నగన్న - వారిఋణముతీర్చగా
తలిదండ్రులకృపనాపై - దనరువరకుభుజబలమున।
నలవాస్తోష్పతినైన - న్లేబుద్ధివాచస్పతి॥నై॥

సీ. భూమిపీఠమునభంబు న్మోటివందిరిబహుళా స్త్రీతతిసాక్షివహ్నిగాగ
ముకుటతనుత్రాణములనుండిదుల్లెడు రవము త్రైముల్దలబ్రోలుగాగ
జంబుకస్వస్తివాచకులకుశత్రులతల లెంతయు ఫలప్రదానములుగ
గూలెడిభటహాయకుంభిభూరిధ్వనులలోలిబాజాబజంత్రీలుగాగ
బలువసంతము నెత్తురువరదగాగ
నాకబలిగ్రముగ్గులట్టు లాంత్రములు మెరయ

మరియుబాగయొజ్జరంకృతి మంత్రములన
బెంజ్జీమూడుదు విన్నావాలో విజయలక్ష్మి.

మంజరి—కన్నడా.

౧ తల్లిదండ్రులకై మునివృత్తిమాని తవిలి శత్రులజయింతుఁ
జేగినాకుఁదొల్లిగల్గు రాజ్యము శీఘ్రముగ నాక్రమింతుఁ
౨ అనితలపోయుచు జననీజనకుల కంతఁబరిచర్యసేసి
యొనరథనుస్సారములంగొని యుటజద్వారముడాసి
౩ సత్యవంతుఁడున్నప్పుడు దవ్వుల సైన్యమునిచి యశ్వపతి
యత్యంతముదమునందాతురు భార్యయువెనువెంట రామందగతి
౪ జేరివీరరసముమూర్తిభవించిన యట్లొప్పు నతనికిఁ
గోరియిట్లనె గభీరవాక్కుల సుగుణరూపధైర్యధనికిఁ

వ. భళిరా యెవ్వఁడవీవరణ్యమున నీభంగినస్త్రహస్తుఁడవై
గలరాపుత్రము సత్యవంతుఁడట స్థానభ్రష్టులౌ తల్లిదం
డ్రులసంరక్షణ సేయు చెక్కడగలండో చెప్పుమా వానితో
లక్ష్మాకుంబనియున్న దన్నృపతికిట్లన్నబల్కె నవ్వీరుఁడుఁ.

నాట—త్రిపుట.

ప॥ శూరతనాకేదీమత్పిత్రు-వైరులపోతరమడపనియడ॥ శూ॥
అ॥ కారడవిన్నాతల్లిదండ్రులు-కష్టబెట్టుక్రూరులకుగాక॥ శూ॥
చ॥ వైరాగ్యమునఁ - గడుముదమున ।
వారై కరుణఁ - జనచయమున ।
ఘోరవిమఖులఁ - బహుసాధుల ।
గోరియాసడింప నిటువచ్చిన ।
కుత్సితుల బారిగానకున్న॥ శూ॥
౧ అపురాయిన్నాళ్ళకస్మదీయ - యాస్త్రాగ్ని కాహుతిలభించె।
వివిధశత్రువులబరిమార్చెద - బిత్రాణమిప్పుడు నేదీర్చెద।

ఎవడవురా నీ వేనామా రాజ్యము గైకొంటివా
హా వాయత్తుండవుకమ్మని - యతిశయముమూఢునా నాటు॥ సా॥

స్రగ్ధర. కఠినజ్యాఘోషమాశాఘనకరటిఘటాకర్ణముల్ వ్రక్కలింపన్
పిఠరప్రోద్భూతదావాగ్నినిబిడపరిరాణ్ణరసాగాళిగాల్పన్
జఠరీభూతారినూత్నోష్ణరుధిరమదిరోన్మత్తభూతంబులార్వన్
విరచల్లోల్ప్రతింపనస్మద్ధ్వజయుయశము దిగ్భిత్తులన్వ్రాలవైతున్.

గీ. అని ధనుష్టంకృతియొనర్చి నతనిరూప
ధైర్యగాంభీర్యశౌర్యాతివీర్యములకు
నద్భుతామోదములఁ బొంది యశ్వపతియు
నయముగాఁ బల్కె నిటు విరుదవ్యసన్వ.

శా. అన్నా శస్త్రమునఁ గానసీకు వినుమాయుత్సాహ్యుడన్నను నిన్
గన్నారంగలలోనఁ గాంచి యిదె మత్కన్యాలలామంబు దా
నిన్నున్ భర్తఁగఁ గోర్వవచ్చెఁ గొనుమీ నీరేజపత్రేక్షణన్
గన్నుంధన్యనిఁ జేయుమన్న వినయానందప్రపాయుక్తుఁడై.

మంజరి — జంఝోటి.

సత్యవంతుఁడుం గనదగుజననీ జనకులకశ్వవిభునిరాక।
యత్యుత్సాహముతో జెప్పగవిని యాపుణ్యాత్ములువీక।
ఎదురుగానేఁగియాదరించియెం తేనింగుశలంబడిగి।
పదపడియాతిథ్య మొసగివియ్యాపు బహుళతినెసిరకదగి
అంతయశ్వపతి తనమదిదేల్చిన నాసాళ్వనృపతిమెచ్చి।
యింతింగొనుమనియాత్మజునికాజ్ఞనిచ్చె మోదంబు హెచ్చ
చన్నుదోయిపైగీఁటినిడుద వాల్గన్ను తూపులెదదూయ।
దన్నుంగనుచిన్నదానికై రాతనయుసిగ్గుతలపోయ॥

సీ. తో డగెనకట్టయిట్టిదుర్భరాటవినెటువారయునీము ద్దుకోమలపదాబ్జ
తలపబాపాణవితర్దికపై నెట్టులోనఁ సకూర్చుండురంభోరుయుగళ

పరుషవల్కలములబయ్యెదనెటు వేసికొనజాలునిక్కచకుసుమగుచ
భీకరవ్యాఘ్రభల్లూకంబులంగని సైచుటెట్లీమృగశాబనేత్ర
క్రూరవిధియేలనీ సుకుమారగాత్రి
నెగసినాబోటి యడవిపాలసికిగూర్చె
నిట్టిసర్వాంగసుందరి నెట్టులీచట
శ్రమపడంగజూడగల్గెద జాలిమాలి ॥

క. అనియాలోచించెడి నృప
తనయునిగాంభీర్యరూప ధైర్యవిభవముల్
గనిసావిత్రియు సమ్మద
వనధిమునిగి తండ్రిసెలవుపై జెలువారెన్.

కల్యాణి—చతురశ్ర.

ప॥ పూలదండసత్యవంతు - భూరిగళంబందిడెసావిత్రి॥ పూ॥
అ॥ వాలుగమేల్పూవుల్ గ్రో-వ్వాడితూపులెదందూయ॥ పూ॥
చ॥ పూలతీకుసుమజాలముందలబ్రాలుగాగురియనాడచిక్కని।
వ్వాళిపాడమావిచివురుటగ్గి - పజ్జకోయిలయొజ్జమంత్రమన॥ పూ॥
౧ తలపమృగారవములతూర్య - ధ్వనులజాడగా
మెలపుసనెవళ్లు సాని - మేళమాడగా॥
అలరువిలుకాడు పెండ్లిపెద్దగ - నళిబృమోతదీవనలదిద్దగ।
లలితశ్రోణీనీలవేణి - లావణ్యగుణాతులితకల్యాణి॥ పూ॥

సీ. నలలితపాదాంబుజాతంబులందున గోదంగతుమ్మెదకవకూడునట్లు
భాసురనిమ్నానాభీసరోవరమున గండుబేడిసజోడుగలయుభంగి
వ్రధితపీనోన్నతోరఃప్రదేశంబున ఖంజరీటము జతగట్టుమాడ్కి
కమనీయవక్త్రరాకాసుధాకరుపజ్జఘన చకోరముజంటనెనయుకరణి
ఏకముగవలపుజిగురున నెదలనతికి
సన్నిధింజేరినకొలంది చనువుమిగిలి

రెప్పలెగసినక్రమమున గొప్పమీరి
దంపతులు చూపులొండొంట దారసిల్లె॥

గీ. పిదపనల్లునిచేతిపై బిల్లచేయి
యశ్వపతియును నతనిభార్యయును బెట్టి
కాల్వలై బాష్పములు కన్నుగవం జార
నొుమిడగ్గుత్తికన్బలికి రిట్లువగచి.

కమాచి — త్ర్యస్రగతి.

ప॥ అప్పగించినాముసీ - కన్నామాయొక్క పిల్ల॥ న॥
అ॥ ఎప్పుడడిగెడ్డనడిచి - యెరుగదయ్య యీసుకుమారి॥ న॥
మి॥ అప్పాయిచ్చకముల - కొప్పదాడినమాట।
దప్పదాజ్ఞకు మాఱు - చెప్పదు।
మదిగప్పదునంత-పిప్పదు-చెరుపుమప్పదు-సుగుణాలకుప్ప॥ న॥
౧ నిన్నుగాంగన్న మొదలెం - తెన్నివలచెనో।
యన్నము పానమునదొక్కం - తైననిద్రపోదు।
ఎన్నోనోములునోచి - కన్నా మెంతయుబెంచు।
కొన్నాళ్లిప్పుడెడయుచున్నాము - నీసుగుణము।
విన్నాము-గతియన్నాము నీవె-మన్నాముదుఃఖమాని॥ య॥

సీ. కాత్యాయనీపూజకై సన్నజాజులుగోయమా యమ్మకు జేయిగందు
నొకసారిసాష్టాంగముమాకిడమాపిల్లచెక్కిళ్ళను త్రెంపు జెమటగారు
గూతమేరనుదుర్గగుడికేనడువగ మాబొట్టెయడుంగులుపొక్కులెక్కు
హంసతూలికతల్పమైనమాకూతునకొత్రిగిల్లనపక్కలొత్తుకొనును
బలుతపంబున సావిత్రివరమువడసి
కాంచియెంతయు ముద్దుతో బెంచినార
మకటయిమ్మందయాన నీయలరుబోడి
నెట్టులేలెదో తండ్రినీకిచ్చినాము.

చ. మఱియొకమన్వి కారదవిమాటున నిమ్ముదత్తల్లిదండ్రులఁ
గరమొటు పెంచఁజాలెదవు గావున మాదగురాజ్యమేలుచుం
దరిసట్ప్రభోవరమ్ము నిను నారదుడుద్ధిర సర్వసద్గుణా
కరజగదేకవీరవరుగా నుడివెం జుమి సత్యవంతునా.

క. అనివేడు సత్రమామల
కనెనల్లుడు సుజనులార యదటివు లల్లఁ
వినుకిల్లరికంబుండను
మనుమాకుంగల్గురాజ్యముం గయికొనెదఁ.

గీ. సమయమైనప్పుడీమాట శంభుకరుణ
ననుచునర్థిన జామాత యుపసీతి
కద్భుతంబంది తనుదనయకుఁ జేర్చి
వగచుతండ్రికి సావిత్రిపలికెనిట్లు.

(బ్యాగు) ఝాగు—చతురస్రగతి.

ప॥ తగునాజాలిమాలఁగనా - తండ్రికన్యాదానమిచ్చితరియించి॥ త॥
అ॥ మగువయెదిగినంత - మగనిసొమ్మెయగు।
మాయమ్మనీకెట్లు - మరిలభియించె॥ ద॥
౧ లోకమర్యాదయిదిసు - లోకనియురుగనిధర్మమెయ్యదికద్దు।
నీకుకొడుకుగాక - నేనేలబుట్టితి।
హాకన్నవారల - కేకన్నెసుఖపెట్టె॥ త॥
౨ మరికంటదశివెట్టినయ్య - మాయయ్యనంజంపుకొన్నట్టిసుమ్ము
సరిగమముదీవించి - మాయమ్మతోగూడ।
సంతోషమునసీవు - జనక బాగుబాగు॥ త॥
చ. అనిధృతిజెప్పుచున్న తనయంబలుసారులుమద్దుబెట్టి యు
జ్జనవిభుడెట్ట కేలకు వెసన్మదిదిట్టము సేసి వీరకా
నిని మఱివీరకత్తియను నెమ్మనిగోడఁ గావుమంచు ప్రా
ర్థన మొనరించి వెన్నెసబదంపడి జూచుచు నేగెదారతోఁ.

గీ. అటులసావిత్రి తలిదండ్రులనుగజూచి
యాత్మధృతిబట్టి తననగలనవలబెట్టి
వల్కలమ్ములు చెలిమిటివలెనుగట్టి
ముదమునం బర్ణశాల కాపురముచేసె॥

సీ. ప్రొద్దుపొడకమున్నె నిద్దురలేచునిల్లువరించి చెర్వునస్నానమాడి
మంచినీటిందెచ్చు మామకునత్తకు బరిచర్యసేయు నాపైని వండి
వడ్డించు నందరుబరితృప్తులైనసంతట గారినర్పించి ధవునిభుక్త
శేషముంభుజియించు జీరెలనుతుకు నివ్వారికంచి పిష్టంబు శా

గుసేయు। ఆవునకుకుడితినిడు ఫలహారములను
బెట్టిగురులకు శయ్యగల్పించిహాయి
బాటబాడుచుమొల్లన బదములొత్తి
పిదపనొక కొంతరేయిక విభునిజేరు.

క. వరుని గసికందనీయదు
మరివేల్పుంభంగి నత్తమామల జూచున్
అరయంగా సావిత్రికి
సరియిల్లాలెన్నదైన జగములగలదే॥

మంజరి — మాగువ

సతితనవిభునకు నారదుడుఁ విన మితిరేపువచ్చుననగ,
మతినెరిగి నేటినుండియునశన వ్రతమాచరించుకొనగ।
నూనివేయిరేకుల పద్మంబుల నొక వేయింటి నమర్చి।
మానుగనామసహస్రమునను మానినిపూజనొనర్చి
అత్తమామలకు బ్రాహ్మణులకు కభ్యవహారతృప్తినడపి
చిత్తములనున్నశోకంబులయ లేనియక దినంబుగడపి
రేయిగూడనుదయమునుబ్లక్రీగారి పదములబూజించి
హాయిగనందరునిద్రించువరకు సంతసేవలొనరించి॥

గీ. వెలదియడుగుల బొటనవ్రేళ్లు మరియు
కాలుసేతుల మణుకులు నేలమోపి
మోడ్పుచేతులపై ఫాలముగదించి
గౌరికటుమ్రొక్కసేసె గన్నీరువార.

## పరజు — చతురస్రగతి

ప॥ సమయమిదెమమ్ము బ్రోవనో - శర్వాణి సేకన్న దిక్కెవ్వరేయ
మ్మ॥ స॥ అ॥ శ్రమపెట్టనేలనో - యమతాళజాలనే।
రమణునినూరేండ్లు - బ్రతికించినను గా।
వుమానీదె - సుమాభార - మునమా దేవి॥ స॥
౧ లేవేనామగనిజంట నా - పాపదైవము నా కెడపగలడంట।
నీప్రాపుగొంటినే - నిన్నెనమ్మియుంటినే।
కాపాడుమంటినే - కాంతుగరజు కాని కాంతయరజు।
వాల్గత్రిలేనిపరజు॥ స॥

మ. జగమెల్లన్గలిగించు బెంచుమరియుంజక్కాడు నీలీల నీ
సగమానిర్గుణుడౌశివుండు భవదంచత్త్వాదనీరేజనే
వగదాయంతమహాత్మ్యమందిరి హరిబ్రహ్మాదిముఖ్యామరుల్
నిగమాతీతవు నిన్నుతించుటెటు తల్లీబ్రోవుమా శ్యామలా.

మ. అకటాశోకపయోధిలోమునుగు సన్నత్యంతమున్దల్చి నీ
దుకృపానోకనుబెట్టి యొడ్డనిసి సంతోషంబునంజేర్పు నీ
యకలంకాంఘ్రిసరోజభక్తిగల నాకాపత్తురాజెల్లునా
యికజాగేల భరింపజాల నిటుతల్లీబ్రోవుమా శ్యామలా.

## కాఫి — త్ర్యస్ర.

ప॥ కనికరమునమమ్ము వేగమె - కావుకన్నతల్లి॥ క॥
అ॥ పనివడిపూజెసరమ్మా - భక్తకల్పవల్లి॥ క॥

మి॥ ఘనశోకానల మూర్ఛనీ-కరుణావృష్టిజల్లి।
నేడెల్లి-నెవరల్లి-మతులొల్లి॥క॥

౧ నీదుదాసురాలగాసమరి-నీవెనాదిక్కు-జగాన।
చీదరచాలుని వాదమింకేల నే-శిశువివరించుదాన।
ధృతిజూపి-యూరాపి-దీనూకాప్పి॥క॥

శా. పారంబెంతయు లేని సంసరణకూపారంబునన్మగ్ని నే
మారుం జర్విత చర్వణంబుగను గర్మంబుల్గడుఁ జేయుచు
న్ఘోరాశానిలతాడ్యమానులయి సంధుగ్రాహసంగ్రస్తులై
యేరుం దేలరు నీదయం గొనక తల్లీ బ్రోవుమా శ్యామలా.

మ. అరయన్గన్గపయున్న సారము ద్వదీయాకారము న్జూచుటల్
కరముల్గల్గుఫలంబు నీవిలయమున్ గైసేయుటల్ సత్క్రియల్
దొరుపన్భాగ్యమహర్నిశంబు నుభవత్కీర్తిం బ్రశంసించుటల్
నెరినీభక్తియె జన్మసార్థకము తల్లీ బ్రోవుమా శ్యామలా.

కుంతలవరాళి—చతురస్రం.

ప॥ పిలచినపలుకవి దేమలుక-లలితాశ్రుతివంజరపుంజిలుక॥పి॥

అ॥ పలుమరు వాదా నేనినునమ్మలేదా-
పాలించునీదానగాదా మర్యాదా॥పి॥

౧ సరుగుసరమ్మా-తరియిదెసుమ్మా।
భక్తాళి మానసమరాళి కుంతలవరాళి ॥పి॥

మ. గణుతింపన్వశమా నిరంతరము భక్తవ్రాతముల్గావ గం
కణముంగట్టిననీకృపాపరత వేడ్కంజంద్రహాసాఖ్యర
క్షణగావించగలేద సర్వదివిషచ్ఛత్రుల్ లులాయాసురు
క్షణకాలంబున జంపి ముజ్జగముల్రక్షింపగాలేద నీ
ఋణముందీర్పగ నేరిశక్యమగు దల్లీ బ్రోవుమా శ్యామలా.

మ. భవదాజ్ఞావశవర్తులెల్ల విబుధుల్ప్రల్మారు నీలోనఁనీ
భువనంబుల్సృజియించుచెంచు మరియుంబో కార్చునీలీల నీ
స్తవముస్సేయఁగలేక వేదములలజ్జందాల్చు నీకన్నది
కేవ కేనాదగుబాధమాన్పుటకు దల్లీ ప్రోవుమా శ్యామలా.

నారాయణి—చతురశ్ర.

ప॥ ఎటుననుగాచెద-పీశ్వరినీ॥ వె॥కటకటనాదగు-కష్టముబాపి॥యె॥
అ॥ కుటిలకుంతలినీకు మరిదయలేద।
తటుకునరావేల-నా-తాళగజాలనె॥యె॥
చ॥ మటుమాయలుసేయకు నీవిటుమాయమజాలముతగ।
దిటుమూమనవినివిని-శటాలునన్నటాక్షముత్కటంబుగా॥నె॥
౧ కనుపడవాకనుగనదగదిరగ।నిను నెరనమ్మితినిలఘుమునాధృతి
ఘనదావదహనసదృశమయి।నిదానముగమనసుదరి।
కొనెనాశోకము-నిధానముగనిను-దాచితినెద-
ను దాసురాలను నారాయణి॥యె॥

మ. సరిగాజ్ఞప్తికిదెచ్చుకొమ్ము మునుసేచందానబిల్వాటవిక్
సరవిన్మాసములుమెచ్చ ఘోరతపముంగావించినావో మరే
కరణిన్మందులురాసి స్థాణునివశుంగాజేసి సామేన నె
ట్లురవై యుంటివి నాకటుల్దగదె తల్లీ ప్రోవుమా శ్యామలా.

మ. జాలింబొందు పరాకుజెందకు నమస్కారంబుగావింతు నీ
వేళందాసులయందునీకుగల సత్త్వేమంబుగన్పన్ప నక్
కాలన్మించుము నీప్రేమ ంచుమిక నీభారము న్నమ్మయ్యా యో
యోలా యిట్టులు పేక్షసేసెదవు తల్లీ ప్రోవుమా శ్యామలా.

గీ. అంతవేగినతోడనే యత్తమామ
లకు వలయుసేవలొనరించి లలనతనదు
భర్తయెప్పటివలె సమిత్ఫలములకయి
యడుగసిద్ధపడిన వానికనియెనిట్లు.

భూపాల—చతురస్ర.

ప॥ తోడరానిమ్మనను - గూడనాథానీ॥ తో॥
అ॥ నేడునినుబాయరాదు - నియమమైన నిదోక వ్రతము॥ తో॥
ఉ॥ మనివినాలించు -మాటచెల్లించు నెనరుంచు॥ తో॥
౧ అత్త మామలకు సేవ- లన్ని జేసితి।
పొత్తునవారలసెలవు- బొందివచ్చితి।
సందియమేల- సత్యవిలోల భూపాల ॥తో॥

సీ. నినుజూడకుండిననిముసము దినమగునినుజూచుదినమరనిముసమగును
నినువినకుండిననిముసము నెలయగు నినువినునెలయరనిముసమగును
నినుబల్కకుండిననిముసమ్ము నేడగు నినుబల్కు నేడరనిముసమగును
నినుగూడకుండిననిముసము యుగమగునినుగూడుయుగమరనిముసమగు

ను। నావ్రతముకొనసాగించు నాథనేను
దోసినీడపగింది నీతోడనుందు
మనవిచెల్లించు నీవెంటమలయుచున్న
నెచటనైనను వినుము నా కేమికొరత.

క. అనిబ్రతిమాలెడిభార్యన్
గని మందస్మితముచేసి కాంతుడుప్రేమం
బుననాపె న్బిగికౌగిట
గొని ఫాలముముద్దుబెట్టుకొని యిట్లనియెన్.

బిలహరి—రూపకము.

ప॥ ఇంతచోద్యమైనవ్రతమి - దేలసుకుమారశీల ॥ఇంత॥
అ॥ కాంతాయుపవాసజా - గరమ్ములిటుమేల ॥ఇంత॥
చ॥ సంతతశ్రమారమ్యగా - క్రాంతముబహుళదుంతము।
కాంతారముజోరశక్యము - కాదకటనీవంటికోమలి॥ కింత॥
౧ చెంగల నకుజేగురు - రంగుబూయునేలనే।

యంగననీబోటిసాధ్వి - కక్కఱలేదొండువ్రతము।
గంగాధరుపై భక్తిం - గలిగిసర్వభూతదయచె।
లంగినదనంతవచ్చు - స్వర్గమోక్షపులబ్బులహరి॥ ఇంత॥

సీ. దుర్భరసింహశార్దూలగజాతములు సారెకువినియెట్లుసైచగలవు
భూరిఘూత్కారవిస్ఫురితఘోరవ్యాళ తతిగనుంగొనియెట్లు తాళగలవు
క్రూరకంటకసాంద్రకుంజపుంజంబులు నారుసీవెట్టులదూరగలవు
లలితగాఢాంధకారములమధ్యమునున్నమార్గములఁ ద్రొక్కనెట్లు నడువగలవు

యెన్నడయినను రవిరశ్మి నెఱుగబోక
చెలగిపుట్టింట బెరిగిన చివురుబోడి
వకట మాపర్ణశాలనీకబ్బుపాట్లు
చాలవా యడవింగూడ శ్రమమి కేల.

క. పోనీయన్న మగోరని
దానవు నీయిష్టమనుచు దమనీమణితో
గాననపథేంధనమ్ముం
దేనేగనతండు నంతదెలతెలవారెన్.

నతఱకి — కాఫి.

చనిచనిమంవట బలురకంబులుగ సంవశిజేయువిహంగములు।
గొనబగుపచ్చికపరుపులపై బెనగొను మగయూడభుజంగములు।
పలుమరుంబెదరివెన్జూచిత్రుళ్ళి పరుగులిడు కారుగుఱ్ఱములు।
బలిసిపెక్కుతీరులలేదిగెలబై నల్లబడినయశ్రమము।
నయముగ దెమ్మెరయాటగొల్పింప నర్తనము చేయుమంజగులు।
కెయెకిజెయిగొల్పినాధునితోడన్ జిరజిరదిరిగెడికుంజరులు।
వివిధజంతువులకిరవై మేడల విధమునయున్న కుడుంగములు।
సువిదలబిగికౌగిళ్ళనీడువక యొప్పుగనెగిరెడుభృంగములు।
నానాలతలెగబ్రాకి సఘనహింతాలతాలతర్కొలములు।

బూనిముట్టిలన్నేలఁగ్రుచ్చుచు న్ముస్తలందినెడుకోలములు।
ఉలికిమ్రరియూడలపయినుయ్యాల లూగెడు గోలాంగూలములు।
చెలగిసెలయేటియిసుకదిన్నెపై జెరలాడెడుశార్దూలములు।
తేనెకై తేకుమ్రాకులెక్కి మరిదెబ్బనంబడెడి ఋక్షములు।
నేనుంగుకదుపుగాంచి మిగులగర్జించుచున్న హర్యక్షములు।
ఎండనైన కొరనీకదట్టమై యేపుగబెరుగు వెదుర్పొదలు।
కొండలనడుమం దేజరిల్లు కొలకులదరి బెండమొలి గొదలు।
పగగద్గ్యనస్పర్శమాత్రమున వ్యాధులూడ్చుపరమౌషధులు।
పురాతనములగాసమాధినుంటం బుట్టలుబలియుతపోధనులు।
జాలనవసరంబుల గన్పర్చెడి స్థావరజంగమగోత్రములు।
నేలకవిశేషవర్ణింపలేదనుభవైక వేద్యోరుచిత్రములు॥

చ. చెలగెడు సవ్యాంతరవిశేషములంగని భీతివిస్మయం
బులఁగొనుభార్యనెంతయు గవుంగిటజేర్చుచు ముద్దుబెట్టుకొం
చెలసటదీర నొక్కకమలాకరతీరము జేరి కాన్గ్రమా
కులదగు నీడనుండి తనకోమలికిట్లనె సత్యవంతుడున్.

శ్రీరాగము—చతురశ్ర

ప॥ కాంతాకనుగొనవేయి - కాంతారము సొగసు।
ఎంతో బలుసంతోషము - నెసయించెనె మనసు॥ కా॥

అ॥ ఇంతిహరాంతకారినడచె - దంతి మరుసిచేమల్లెపూ
బంతియందములకు మేటిబ - వంతిసుగుణాంద్రాంతి।

మి॥ సంతతంబుజంబూబదరీవన - సఖజూరనారికేళరంభా।
సంతానస్వాదుఫలభోగ్యముల్।
సకలతపోధనవాసయోగ్యముల్॥ కా॥

౧ ఆచెర్వునసిద్ధాగిగిన నారోగ్యము హెచ్చున్।
ఈనోదపమొవరింప నభీష్టార్థములువచ్చున్

వీచుచున్నల్లగాలియెండఁ గాచునస్సూర్యుఁడు వెన్నెలవలె
బూచుఁ గమ్మపూవులిచట దోచుఁ గైవల్యానందము।
వాచామగోచరమహిమాస్పదము।
ప్రకటసత్వరాజితశ్వాపదము।
నీచరిత్ర బోలి విరహితాగము।
నిరతనిశ్రేయసశ్రీరాగము॥ శా॥

సీ. లలనయికాఱు వెలగపండ్లు చవిగొంట కెంత రోమాయయ్యా యిష్టపడును
తరుణి యిాపొట్టి కాకరకూరదినుటకు మాయమ్మ కెంత రోమానసుకలదు
పొలతి యిాయింధనమ్ములు పొగజమ్మ కత్తెగాకులో నీవంటజగుగ నిచ్చు
కలికియీాతుమ్మిపూవులు నాశివార్చన కాగయబెట్టెన వేరునుమ్ము
అనుచు నుల్లాసమున వసించినసమస్త
వస్తువుల ప్రోగుచేసి ప్రాణవిభుని
గాంచి తనమదిలో విజృంభించు భయము
బయలు సేయక సావిత్రి పలికెనిట్లు.

మోహన — చతురస్ర.

ప॥ ప్రాణనాథయిక మళ్ళిపోదమా - యదో వేళమించె॥ ప్రా॥
అ॥ నానబోకుమింక సరసులోనమ్మ - కాలసమితి చాలువైకగమ్మా॥
౧ కనుమునీవు కూర్చునస్తువులు మనగంపకధికమయ్యె।
మనలనొక్కజాములోనరమ్మని।
మామయాజ్ఞయిచ్చె మదనమోహన॥ ప్రా॥

సీ. సూర్యకాంతిసుమంబుజూచుచున్నదిదలయెత్తి పోద్యంబుగనినునివైపు
ఆహారముననేగి హాయిగాబక్షులు మళ్లుచున్న వితమగూళ్ళకొరకు
మొదటదబ్బున సాగిపోడవగునీడలిప్పుడు క్రమక్రమముగ బొట్టివారె
చల్లనిమన్నుపై జల్లుకొను గజగండమ్ములే చెన్నునీర్దాడిగవచ్చె
ఇంటికిప్రయాణ పోదమింకేలజాల
మనగ నాసత్యవంతుడు డొద్దునకువచ్చి

తనదుకణతల నరచేతులనుగదించి
శివశివా యెంతతలనొప్పిజెలగెననుచు.

క. తపిలి తనదుతొడ నొక భా
హువునుంచిబోరగిలపడుచు నూపిరిగ్రమ్మన్
డవియుచుచుండిననాధుని
గవుంగిటగదించిపలికె గలికి యనిట్లన్.

నవరోజు — చతురస్ర.

ప॥ ఏమికర్మమిదినాధమన । కేలవచ్చెనీబాధ॥యే॥
అ॥ ఈమూర్ఛనీవు కష్టపడుచుండ - నేనెట్లుభరియింతునో కేదారి ॥యే॥
చ॥ నామొగముచూడలేవా యోకొ - నాథెబల్కలేవయ్యయ్యో ॥యే॥
౧ ఇంతమున్నైసదగ్గలేదానొప్పి - యిపుడుటులున్నదిరానాసామి।
మంచువలెజలుపగ్రమ్మెనీమొఖములు - మరిగాజుబారనేల।
కొంచెమైనవీక్షించవానను - బెంపవామాసవరో॥ శ్రీ॥

సీ. అమ్మదుర్గాసంతతాశ్రితజనభయ భర్గరక్షించునా ప్రాణవిభుని
సత్యమూర్తిగనేగుసరసిజమిత్రుడా సత్యవంతునిబ్రోవసురగరమ్మ
సంకల్పసిద్ధులో సంయమివరులార మంత్రించినావిభుస్మనుపరండు
అతిరయంబునబరమౌషధులారమీరాగోవేయుడు నాదుకాంతుమీద
అక్కటకట యెవ్వరైననడ్డుపడరు
యేమిసేయుదుసింక నాకేదిదారి
యనుచుసావిత్రివిలపింప నాపెభర్త
యున్నహా దేవయని తనయుసురువిడిచె.

క. తనకాంతుండటులొటం
గనుగొనిదండంబుపగులగా శోకాబ్ధిన్
మునిగి తలమోదుకొంచా
వనజేక్షణయేడ్చె నిట్లుబండలుకరుగన్.

ముఖారి — ఖండగతి.

ప॥ హా జగదేకవీరనాథా - యయ్యయ్యో మేరుధీర॥హా॥
అ॥ ఏజాడ కేగెదవో నను గూడ నీతోడ - నిప్పుడు తీసుకొనిపోరా।
ఉ॥ రాజా రూపనిర్జితమనోజా - రవితేజా॥హా॥

౧ నీమీద బుట్టెడాసనాథ - నేబెట్టుకొన్న దాన।
ప్రేమయింతయు మరచి నన్ను - విడనాడితివి।
యేమి చేసితి నేరము - సామి పలుక వేమి ద్విరదగామి॥హా॥

౨ నీతల్లిదండ్రులు చట బలుమారు - నీకెదురు చూచుచుండ్రు।
ఈతీరు జాగేల జేసెదవు లెమ్ము మన - మేగవలె వేవేగము।
నాతోడు సుమ్మా నీవింక - నావంక జూడకున్న॥హా॥

3 ఇందుకా నాడు కనుపచ్చి - యీవునను వలపించితి।
అందకాడా నాదు మొఱ్ఱ కొంచెము వినవ - యన్యాయమింతి తగునా।
సుందర సుందరధృతి - మందగ నిన్నే మందుర॥హా॥

౪ కారుణ్యగుణసాగరా నన్నున - కటకట యోచించ నేర।
యూరక నన్నావు నామీద నీకేమలుక - యొకసారి మాటాడగ।
యోరి సత్యధారి దుర్ముఖారి॥హా॥

సీ. నాప్రేమగన వేమమీపగిండని వేసితో కాదు సత్యవంతుడవుగాన
భూతమెద్దయిన నింబొదవిన దాకాదు శోదరిభూతేశభక్తుడవుగాన
పరసునసర్పంబుగరచె నాసిను గాదు నీదేహమున గంటు లేదుగాన
బడలి యుంటన్న ద్రపట్టెనాయదయుగాదు ఛ్వాసనిశ్వాసలుడిగెగాన

కొండనైనను బడికిటబిండిగాగ
గొట్టజాలిన పెంజగజెట్టివీవు
తృణములోపల దలనొప్పిపైచలేక
యిట్టులైతివి దుర్విధి కేమనందు.

పున్నాగ — త్రిపుట

ప॥ అయ్యయ్యో నాప్రాణేశా - యన్యాయమింతేతగునా॥ య॥
అ॥ చయ్యన నను బాసి - చనెదవా నీవొంటిగ॥
చ॥ నెయ్యము లేదా నామనకెంతో - నేస్తము కాదా।
వెయ్యిసార్లు పిలిచిన బలుకవు - పెరదానా కోపము॥ య॥
౧ నీవుండు చోటనే - నేగూడనుండెద।
నిడబాసినవస్తు - వేడనుందునురా।
వాడినయసమునల - బ్రిసుకనీయకిట్లు।
పాడుదైవము జేసెనా - యింతద్రోసెనా।
జోడుమనకు బాపజాలడా - వ్యాడైన మూడులోకంబుల।
చూడు మెట్లువచ్చెదనో నీ - తోడనేను వేగబున్నాగ॥ య॥

సీ. అంబికాంభక్తురాలో కాంత వైధవ్యము నొందదనుచు బలుకుచుందురెపు
డు। తలిదండ్రులకు సేవదప్పక చేసిన యాతని కపమృత్యువంటదందు
పతియాజ్ఞమీరని పరమసాధ్వికి బంచభూతములు స్వాధీనములగునందు
సతతంబు నీవలె శంకరు సద్భించువాడు శతాయువై వరలునందు
పెద్దలిట్టుల యన్నారి సుద్దులెల్ల
రిత్తలై మనయెడ విపరీతఫలము
నిచ్చె గాలంబు గడుపగ నెవరితరము
పౌరుషము చెల్లునా విధిప్రతిఘటింప.

మంజరి — నాధనామక్రియ.

అనిసావిత్రియు బలవించుచుండ నాపెనుగంటజముడు।
ఘనకాలపాశధరుడై భీమాకారుండై దుర్దముడు!
కనుబడియా సత్యవంతుదా సూక్ష్మదేహమాకర్షించి
కొనిపోపగ నా సాధ్వీమణి వెనుకొనెనంతట హర్షించి।
అప్రతిహతగమనంబున వచ్చెడు నా పతివ్రతం జూచి।
యాప్రేతపురీశుండిట్లులనియె నప్పుడు తనచేయూచి॥

సువర్ణాంగి—చతురస్ర.

ప॥ కూడదిట్టిలోపిల్లమా - తోడమానుషశరీరముతోరా ॥కూ॥
అ॥ వీడు కాలధర్మమందె నీకిక - వీనితోడబనియేమున్నదిరా ॥కూ॥
చ॥ చూడుమావరునిదప్ప - వేఱుమావరమేదైన।
వీడుమా రిత్తపూన్కి - నేడునిన్నుమెచ్చితిసువర్ణాంగి ॥కూ॥

ఉ. నీవుపతివ్రతామణివి నిక్కముగా మముబోటిదివ్యులన్
గావునజూడగల్గితివి కర్మవశంబుననీదుభర్త నే
డీవిధినిర్గెలోకమున నెల్లశరీరులకిట్లు పుట్టువుల్
చావులునైజధర్మములు చచ్చినవారిక రారు సుందరీ.

గీ. ఇట్లుజముడువల్క నంతయుసావిత్రి
తనకుగగనగతియు ధర్మరాజ
దర్శనంబు దుర్గదయుకతంబునగల్గె
ననుచుసంతసించి యముని కనియె.

సావేరి — చతురస్రజాతిత్రిపుట.

ప॥ ఇటుసేయదగున మాకోశంప్రీ - యెల్లధర్మములనెఱిఁగిదైవమ॥
అ॥ కటకటాయెంతో ముచ్చటగా - గలసిమెలసినాపతియునేసుండ।
చ॥ ఘటనాఘటనవిదగ్ధుడవున్ న - కలచరాచరాధ్యక్షుడవున్।
జటులపాతకవిపక్షుడవున్ స - జ్జనాభీష్టదకటాక్షుడవున్।
చ॥ తటమటకాదాయిదియ - కపటికములేదా।
యిటుమాయలుపనికిరావింకనా - మగనిమళ్ళిబ్రతికించిపెంచుమా ॥ఇ॥
౧ ఏమినాపుణ్యమెల్లలోకముల - కీశుడవిటునీదర్శనమిచ్చితి।
స్వామీనీపదతామరసయుగము:-
సకలసంశ్రితాభయకరసుభగము।
కామితమందారసంతత - శ్యామాహృచ్చోరా।

ధీమహితవిచారానిగమనం - దితిజగబాధారా
తామసమేలానీకింతయా - ధర్మము మేలా।
నామనోహరుని నన్ను నెడబాప
నాయమూయయ్యోయీనావే॥ రి॥

సీ. కాంతునితోఁ నంటకన్న బతివ్రతకేకోర్కె మరియుండు లోకమందు
నీయెఱుంగనిధర్మమే యెడనున్నది పతికంటెసతికొండుగతియుగలదె
తప్పకనూదితోదారంబునూఁడ్కి బ్రాణేశుని వెంట నేనేగవలయు
నదియటుండనియిక నేడైనవరముగటాక్షింప నీకిష్టమయ్యెనేని
యకటజాత్యంధులైన నాయత్తమామ
లకుగనుంగవలిమ్ము నీదుకృపచేత
కొడుకునుంగోడలింజూచు కొంద్రువారు
తవిలిముచ్చటదీరగ ధర్మరాజ.

చ. అనవినియాపెతోడ జముడత్తకుమామకుగన్నులిచ్చితిక్
వనరుహనేత్రచూడుమిదె వైతరిణీనది దీనిదాటగా
జనదిక మర్త్యదేహులకు జయ్యనగావున యిచ్చిపొమ్ము నీ
పెనిమిటినీకురాడు మరిప్రేతము పైనడియాసలేటికిక్.

గీ. ఇటులబల్కుజముని నీక్షించియాతని
నాపవలయు బ్రెళ్ళ నుడిగియడిగి
యనుచు నిశ్చయించి యాయమ జమునితో
నొసటకేలుమోడ్చి నుడివెనిట్లు.

దేశి — త్ర్యస్రగతి.

ప॥ కన్నతండ్రినామీద - గరుణసుంతైన లేద॥ క॥
అ॥ నన్నునావిభునినెడప - నాయమమా మనుబ్రోవరాద॥ క॥
ఉ॥ అన్నాయెల్లవేలుపుల మిన్నా నీకన్నదిక్కెవరన్న। క॥

౧ నా పెనిమిటియందకాదు - నగసమానధీరుడు।
ఏపాపమెరుగడు మ - రెంతోమంచివాడు।
కాపాడవ సకలజగ - ద్దీపదయాకలాప॥ క॥
౨ వీసమైననాదుమగని - విరహమోర్వజాల।
దోసిలొగ్గినానునను సం - తోషవర్చవేల।
ఆసించినభార్యనిటుల - బాసియుయ్యోనాపరదేశి॥ క॥

శా. అయ్యోనాపతియున్నచోటనె యవశ్యంబుందునేగూడ హా
వెయ్యేలాయదియట్టులుండని జగద్విఖ్యాతచారిత్ర నీ
వెయ్యంబుంగనుపర్చి పావమనబున్నింబన్న నెట్లుండు నిం
కెయ్యే కావుల వాని కేఫలముబ్రాప్తించుం దయంజెప్పవే.

క. అనవిని జముడిట్లను నో
వనితా స్వసుఖాభిలాష పాపముసుమ్మీ
వినుమిక పరోపకారం
బొనర్చుటయొప్పన్నమా మదుద్దేశమునన్.

గీ. పుడమిలోనింజెయున్ శోకము న్భయంబు
పరమునన్నరకబాధయు బాపమొసగు
యిహమునన్నిత్యసంతుష్టి యిద్ధకీర్తి
యుమదివ్యవైభవము పుణ్యంబొనర్చు.

లతాంగి—రూపకము.

ప॥ నరకబాధపడెడిదుష్ట - నరులతెరగు వినుమా॥ న॥
అ॥ వరారోహసరోజాక్షి - పరమపతివ్రతామణీ॥ న॥
మి॥ పరగవ్యభిచరించువారు - పలుతీరులదొంగలున్।
సరిగగూటసాక్షులున్ - జంతుహింసనేయువారు॥ న॥
౧ తలిదండ్రులబెంచనియు - ధములులంచగొండులున్॥

సాంఘికతీర్థదైవముఁ - బశులుగురుద్రోహులున్।
బలులోభులువడుఁగుసౌమ్యు - వలన బ్రజలకునీచులుఁ
వెలితికృతఘ్నులున్మరియుఁ - వివిధపాపులో లతాంగి॥ వ॥

సీ. అలనాఁడు పరభామనాశించిచూచిన వీఁడు పాపము కనుల్బైరుకుఁడంచు
భర్తనుమోసగించిపరులతోఁ బవ్వళింపుటకు బండ్లాడఁగొట్టుఁడనుచు
నితరకాంతల నాశించె నీదుర్మార్గు నగ్నికుండంబున నదుమఁడంచు
బైకిబతివ్రతవలె నటించుచు నీపెంకె జల్లంగొట్టవే యుఁడంచు

పటుతరంబగు తర్జన భర్జనములు
వ్యభిచరించిన జనములఁబట్టి యిటు
నాదుదూతలు నాఘోరనరకమందు
చెలఁగితగునట్లు శిక్షలు జేయుచుండ్రు.

తర. పలురకంబుల దొంగవారిల బట్టి కాళ్ళను చేతులన్
గులికితిట్టుచు ముక్కుఁపక్కలుగొట్టి పుక్కిలిచెవుల్వాడి
వాడిగఁగోయుచునుప్పుకారము నద్ది యుగ్రగాగాల్చియుఁ
దులనుగన్నుల గ్రుచ్చుచుందురు తోయజేక్షణ నాభటుల్.

శా. మర్మంబెద్దియు లేనిమానవులకున్బల్వాదుబుట్టించుచున్
ధర్మస్థానములోనవారి ధనమున్వ్యర్థంబుగావించుచున్
దుర్మార్గంబున న్యాయవాది మిషనెంతో కూటసాక్ష్యంబులన్
నిర్మాణించెడు వారినాలుకలు ఖండింపింతు బాపోజ్ఝలన్.

సీ. పాలుచక్కెరధాన్యఫలములన్మాని దుష్టాశనులై మనుష్యాధములను
యంత్రవితతి నభీష్టార్థములఁ బలుపక పశులబాధించెడి పాతకులను
అధికారమునసంధులై వ్యర్థముగ సేవకులనుబీడించెడి క్రూరమతుల
తమకుసంపదగోరి దైవతములకు జంతువులను బలియిచ్చుదుర్జనులను

పలురకంబుల మరియును బ్రాణహింస
బరపుకతనాత్ముఁలంబట్టి విరచికట్టి
మేనిచర్మంబులొలుచుచు మీఁదవేసి
చమురుజల్లుచు నాభటు ల్పంతసించ్రతు.

క. తిట్టుచు తనతలిదండ్రుల
గొట్టుచు వారలకు కూడుగుడ్డలిడక దా
బొట్టబలియుదినదుష్టుని
బట్టివసింజీమునూతి బడియ ద్రోయింతురు.

సీ. లాంతికొంపలుదీసిలంచము ల్మేయు మూర్ఖులనురంపంబులఁగోయుచుంద్రు
తసిదీర్ఘపైసనిందకులనిల్లు ప్పుడు మించినిప్పులబొరలించుచుంద్రు
లలిగురుద్రోపలు లంబసుతలాలను లంబొసిపించి పాతరలద్రొక్కించుచుం
ద్రుతుళ్ళిలోభులఁబట్టి నోళ్ళను క్కఁగొట్టి చెట్టులకు వ్రేలగట్టుచుంద్రు
పొరిబొరివరకన్యాశుల్కములను దినెడు
కుత్సితులఁ డొక్క జీల్చి రాల్గొట్టుచుంద్రు
మరికృతఘ్నులబట్టి మా నిన ము
జెలగినకలశిక్షలకు బాల్పేయుచుంద్రు.

సారంగ — ఝంపగతి.

ప॥ నాకమున సంగసుజ - నహాల నిను మాయమ్మ!
అ॥ రాకాసుధాకరపి - రాజితస్మితవదన॥ నా॥
చ॥ నీకై వడిసతులు - న్నిరతాన్నదాతలును।
మాకాంతునిభక్తులు - మఱినూన్పృకవ్రతులు॥ నా॥
౧ ధరలోనసత్యసం - తానములుగనువారు।
తరుచుగా సర్వభూ - తదయాపరులు।
వరధర్మయుద్ధమున - బ్రాణములిడువీరులు
తిరముగగతికిచాత్రు - ధకృతిసారంగ॥ నా॥

సీ. సతతంబునిఖిల దేవతలుసన్మానింప దివ్యపుష్పకములదేజరిల్లి
ఆకలియును నిద్రలేక రుజాజరామరణవర్జితులయిమహిమదనరి
అణిమాదిసిద్ధులనంది త్రైలోక్యసంచార విభవమున సమ్మదించి
శాశ్వతకీర్తులైసత్యసంకల్పులై మొగినచ్చిదానందమూర్తులగుచు
నేనుజెప్పినపుణ్యాత్ములెల్లస్వర్గ
వైభవముజూరగొందురు పతిసదర్థ
నడుగుమేపరమైన నీయందుప్రీతి
జెందితిఁగాన నోమంచిచిన్నదాన॥

మంజరి—సావేరి.

అనఘసావిత్రి నీచేతలుమెచ్చితి యుద్దండధరునితోడ।
ననియెనిట్లుపతినొసఁగుపతివ్రత నెందునెటుజగమున లేద।
చాయమునూత్యసిద్ధధర్మంబునిన్ను బాయజాలనల్లేను।
వేయేల నిక్కంబయినవాముగని విడిచిమఱియుండలేను।
దీనికేమిగానివరము మరియొక దానిగోరుమన్నావు।
గాననాత్మప్రియాకారసపుత్రుల గనగటాక్షించుమీవు॥

సీ. అఖిలసృష్టిస్థితివ్యయములకారణ ధర్మరాజశరణమార్తాండతేజ
సకలబ్రహ్మాండనాయకమకుటకోటీమణిఘృణినీరాజితపదపద్మమోక్షసద్మ
సర్వజగద్రక్షావసంశ్రితహృద్దీప పాశదండకలాప పాపతాప
అంబుదవర్ణసర్వాంతర్బహిఃపూర్ణ శ్యామావిలోలదయాలవాల
దేవుడవునీవె నన్నోచుదేవివీవె
నీవెసగుణుండవున్మరి నిర్గుణుడవు
భళిభళీనిన్నుబొగడ నేపాటిదాన
నాకుపతిభిక్షపెట్టు నన్గన్నతండ్రి॥

క. ఈవిధమున ప్రార్థించెడి
సావిత్రింగాంచిమిగుల సదయహృదయుఁడై

దేవతలుసంతసమున సు
మావళిఁగురియింపబల్కె యముఁడిట్లంతట.

సామ — ఏకతాళము.

ప॥ వేదసమ్మతము నీచరితము సా-విత్రీయశ్వపతిపుత్రిసుగాత్రి॥ వే॥
అ॥ నాదయంబొందితిఁ బుణ్యవతీ-నారీమణియిహపరభూషణమా
ని॥ నీదుసచ్చరిత్రవినకుధన్యులు-నిత్యమభీష్టసుఖంబులుగాంతురు
లేదునీకుసాటిసుజగంబుల-లేమ హీనవేణిమంజువాణి॥ వే॥
౧ అమ్మానీశంస్తికొసపుత్రులు-హాయిగానూర్వురలరెదరు।
సమ్మోదముతో నీభర్తమరల-సజీవుఁడై నిన్నుంగూడు।
నెమ్మనినీమగఁడు నీవుఁజిరగా-లమ్ముసామ్రాజ్యమనుభవించియా।
పిమ్మటశివసాయుజ్యమందెదరు-
విశ్రుతసత్కీర్తిఁబొందిసామ॥ వే॥

చ. అనివరమిచ్చి దండధరుఁడంత దిరోహితుఁడయ్యె నబ్బుఁ దాన్
ఘనముదముం బెసంగొనఁగ గాంతయు నెప్పటియట్లు భూమికిన్
జనితనయంక దేశమున నాథునినెత్తలఁబెట్టి నిద్రలె
మ్మనఘుఁడ జీవితేశయని యాతురతం బదిసిల్చుచుండగన్.

సీ. తొలుఁదొల్తగాలు సేతులుకొంచెముకదిల్చి యొప్పుగనొకప్రక్కకొ
త్తిగిల్లి। వెండియుంబిమ్మట వెలిగలఁబడి బొజ్జయుబ్బనొమ్మునెగయ లోనూ
ర్పుదీసి। బడలికనన్నుఁగవన్నిరుజారఁగ మైవిరఁపునను బిట్టావులించి
పిదప మెల్లనచూపువిచ్చియిల్లాలినెమ్మొగముఁగన్పడఁజిరునగవునవ్వి

శివశివాయంచుఁగూర్చుండి చివురుబోడి
యింతసేపయ్యెననులేపకేలఁజాగు
చేసినావనిమిగులనచ్చెరువునంత
సంతసము ముప్పిరిగొనంగ నింతివల్కె.

## తోడి—ఆదితాళము.

ప॥ జీవితేశనన్ను ముందుకౌగిట - జేర్చుకోరపైసంగతిజెప్పెద ॥జీ॥

అ॥ నీపిట్లుతలనొప్పిచేబెద్ద - నిద్దురంజెందినావికేముందు ॥జీ॥

చ॥ నేవిలపించుచుంటి నంతటమరి-
నీదుసూక్ష్మ దేహమునుంగొని జముఁడు।
పోవ వానివెంబడితి సముద్గతి।
బొందితోస్వర్గప్రసాద మెట్టిదో।
అభోగము. ఆవిధిదనవెంటవచ్చిన - న్నరసియతడుమింట।
నోవనితనీప్రురాతగనుకోరు - మొసగెడనీవనెదక్క-వరమనియె ॥జీ॥

౧ కోరుకొంటినాయత్తమామలకు - గొబ్బునజూపులురావలయునంచు
నారీయటులెనవినాయముసిసిస - నరకస్వర్గసుఖంబులజెప్పి।
నీరమణునుదప్పనురియద్దైన - న్నివమముకొమ్మనగనాదుతండ్రి
కౌరసపుత్రుల వేడినసిచ్చితి - ననుచుతుదకునాప్రార్థనంగరిగి।
కేరినన్ను మెచ్చినరత్రబతి - కింపగవరమిచ్చి
సారిదీవించిచనియావంతగ - న్నారనంటినిట్లుసుఖముతోడి॥జీ॥

సీ. అనిపల్కు-చుండగనంతలోసత్యవంతునితల్లిదండ్రులద్భుతము మీఱ
చూడనేర్చుముదంబుతోడశత్రులనోడ్చి తిరిగిమారాజ్యము తెచ్చినార
మేలరండనుమంత్రిజాలము సేవింప నేతెంచిపుత్రునిచేతసకల
వృత్తాంతము నెరింగియెంతయు గోడల్వేనుతించిమావాడకు వీరకాని

కనిపిరందరు తమదేశమునకుగదలచి
యొక్కమహాదిట్టిసంపద నొసగినట్టి
సర్వమంగళకుం జయజయమటంచు
మధురముగనిట్లుపాడిరి మంగళంబు॥

సురట — ఏక తాళము.

ప॥ మముగన్నతల్లి యీశ్వరీనీకు - మంగళమే జయమంగళమే ॥మ॥

అ॥ సమదగజగామినీశార్వాణీ - సంతతభక్తిసుఖదాయినీ ॥మ॥

౧ ఆగమవిపినమయూరీదుర్గామ - హేమాక్షీ త్రిజగజ్జననీ।
యోగీశ్వరహృత్సరోమరాళీ - యుపా దేవి భువనైకసుందరీ॥మ॥

౨ నారాయణదాసపాలినీయ - నంతసుగుణశాలినీ
ధీరతనినుగొలుచు వారికిన్స్వా-
ధీనముగుచునుండుమయు సారెటు ॥మ॥

౪. గానకవితావధాన ని
ధానులగు మహాత్ములార దయతో వినుఁడీ
దీనిరచియించి దుర్గా
ధీనమ్ముగ కృతినొసఁగితిఁ మోక్షేచ్ఛ౯ ॥

సంపూర్ణము.